రిపోర్టర్లు కావలెను

అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన

ప్రజా టెలివిజన్

యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..

సంప్రదించండి: 8309979541, 9494659622

ప్రజా TV PRAJA TELEVISION The People's Favour

మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541

ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust

APTEL/2001/5268

https://prajatheerpudaily.com

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 25 | సంచిక : 20 | హైదరాబాద్ | శనివారం 11 జనవరి 2025 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




## ఏం మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నారు..

### వికారాబాద్ కలెక్టర్ తీరుపై హరీశ్‌రావు ఆగ్రహం..

**వికారాబాద్:** సీఎం రేవంత్ రెడ్డి అన్న అనుముల తిరుపతి రెడ్డికి స్కూల్ పిల్లల పరేడ్‌తో స్వాగతం పలికించిన వికారాబాద్ కలెక్టర్ తీరును మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. ఎన్నో ఉన్నత చదువులు చదువుకొని, ఎన్నో త్యాగాలు చేసి వచ్చే అఖిల భారత సర్వీస్ అధికారులు ప్రజాసేవలో తమ పరిణతిని, బుద్ధి కుశలతను ప్రదర్శించాలని సూచించారు. అప్పుడే ప్రజల్లో అధికారుల పట్ల గౌరవ భావం ఏర్పడుతుందని తెలిపారు. భారత జాతీయ చిహ్నం మూడు సింహాలు తలెత్తుకొని ప్రజల పట్ల మనకుండే బాధ్యతను గుర్తు చేస్తాయని అన్నారు. ప్రభుత్వాలు వస్తాయి పోతాయి.. అధికారం ఎప్పుడూ శాశ్వతం కాదని అధికారులు తెలుసుకోవాలని సూచించారు. వికారాబాద్ కలెక్టర్‌గా పని చేస్తున్న ప్రతీక్ జైన్ గతంలో రంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా ఎంతో మంచి పేరున్న నిక్కచ్చి అధికారిగా పని చేశారని

- మిగతా 2వ పేజీలో



## వ్యవసాయ యోగ్యమైన

# ప్రతి ఎకరాకు రైతు భరోసా

- ఉపాధి హామీ రైతు కూలీలకు ఇందిరమ్మ రైతు భరోసా
- ఏడాదిలో కనీసం 20 రోజులు పనిచేసి ఉండాలి
- ఒక కుటుంబానికి ఒక్కటే రేషన్‌కార్డు
- గ్రామసభల్లోనే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక
- కలెక్టర్ల సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్:** వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరా భూమికి రైతు భరోసా పథకాన్ని వర్తింపచేయాలని ముఖ్య మంత్రి ఏ రేవంత్‌రెడ్డి జిల్లా కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. దీనిపై రైతుల్ని గందరగోళ పరచొద్దని హెచ్చరించారు. రైతుబంధు పేరిట గతంలో భారీ ఎత్తున ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందనీ, వ్యవసాయయోగ్యం కాని భూములకు కూడా పంట పెట్టుబడి సాయం అందించారని గుర్తు చేశారు. ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదనీ, వ్యవసాయానికి అక్కరకు రాని భూములను గుర్తించి, వాటిని మాత్రమే ఈ పథకం నుంచి మినహాయించాలన్నారు. రియల్ ఎస్టేట్ భూములు, లే అవుట్ భూములు, నాలా కన్వర్ట్ అయిన భూములు, మైనింగ్ భూములు, గోదాములు, ఫంక్షన్ హాళ్లు నిర్మించిన భూములు, వివిధ ప్రాజెక్టులు, అభివృద్ధి పనులకు ప్రభుత్వం సేకరించిన భూములన్నీ అనర్హత జాబితాలోకి వస్తాయని వివరించారు. అనర్హులు ఎవరూ ప్రభుత్వ పథకాలు పొందకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందని స్పష్టం చేశారు. దీనికోసం గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీల రెవెన్యూ రికార్డులు, డీటీసీపీ లే అవుట్ రికార్డులు,

- మిగతా 2వ పేజీలో



## 1+6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో

# ఎప్పుడు చూడలేదెమో!

### అనుముల కుటుంబ పాలనపై కేటీఆర్ సెటైర్లు

**హైదరాబాద్ :** తెలంగాణలో అనుముల కుటుంబ పాలనపై సర్వత్రా విమర్శలు వెలువెత్తుతున్నాయి. స్కూల్ పిల్లలను ఎండలో నిలబెట్టి.. ఏ హోదా లేని సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డికి పిల్లల పరేడ్‌తో స్వాగతం పలికించడం పట్ల తెలంగాణ ప్రజలు నిప్పులు చెరుగుతున్నారు. ఇదేనా మార్పు అంటే అని రేవంత్ సర్కార్‌ను ప్రశ్నిస్తున్నారు. ఇదే అంశంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో ఒక ముఖ్యమంత్రిని ఎన్నుకుంటే.. ఇంకో అర డజన్ మంది ఫ్రీగా వచ్చారు..! ఇది తెలంగాణ రాష్ట్ర ప్రజల అదృష్టం అని కేటీఆర్ పేర్కొన్నారు. 1o6 ఆఫర్ సీఎం వ్యవస్థని స్వతంత్ర భారత చరిత్రలో ఎప్పుడు చూడలేదెమో అని కేటీఆర్ సెటైర్లు వేశారు. వికారాబాద్ సీఎం తిరుపతి రెడ్డికి ఇవే నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రజా పాలన కాబట్టి ప్రజలకి మీ అనుముల సీఎంలలో ఎవరు కావాలో ఎంచుకునే అవకాశం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సూచన చేశారు. సీఎం ఎంపిక కోసం ఐవీఆర్ఎస్ పద్ధతి పెడితే బాగుంటుందేమో చూడండి అని రేవంత్ రెడ్డికి ఒక చిన్న విన్నపం చేస్తున్నట్లు కేటీఆర్ పేర్కొన్నారు.



## తిరుమలలో అత్యంత వైభవంగా

# స్వర్ణ రథం ఊరేగింపు

**తిరుమల :** వైకుంఠ ఏకాదశి సందర్భంగా తిరుమలలో శుక్రవారం స్వర్ణ రథం ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత మలయప్ప స్వామి స్వర్ణ రథంపై కొలువై తీరి మాడ వీధుల్లో విహరించారు. ముఖ్యంగా మహిళా ఉద్యోగులు, భక్తులు ఆధ్యాత్మిక పారవశ్యంతో గోవిందా..గోవిందా అంటూ స్వర్ణ రథాన్ని లాగారు. పాలకమండలి సభ్యురాలు సుచిత్రా ఎల్లా, అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు. ఉత్తర ద్వార దర్శనం కోసం రాజకీయ, సినీ, క్రీడా ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో శుక్రవారం తెల్లవారుజాము నుంచే శ్రీ వేంకటేశ్వరస్వామిని ని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్రాల గవర్నర్లు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన మంత్రులు,

- మిగతా 2వ పేజీలో



## 25 లక్షల నగదు..

# కుటుంబంలో ఒకరికి జాబ్..

### తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం

**తిరుపతి:** తిరుపతిలో వైకుంఠ ఏకాదశి ద్వార దర్శనం టోకెన్ల జారీ సమయంలో జరిగిన తొక్కిసలాటలో మృతిచెందిన వారి కుటుంబాలకు టీటీడీ ప్రగాఢ సానుభూతి తెలిపింది. తిరుమల అన్నమయ్య భవన్‌లో టీటీడీ పాలకమండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ నాయుడు మాట్లాడుతూ.. తిరుపతిలో తొక్కిసలాట ఘటన దురదృష్టకరమని అన్నారు. తొక్కిసలాటలో మృతిచెందిన ఆరుగురి కుటుంబాలకు రూ.25లక్షల పరిహారం అందజేయాలని టీటీడీ తీర్మానించిందని బీఆర్ నాయుడు తెలిపారు. తీవ్రంగా గాయపడ్డ ఇద్దరు భక్తులకు రూ 5 లక్షలు పరిహారం, స్వల్పంగా గాయపడ్డ 31 మంది భక్తులకు రూ 2 లక్షలు పరిహారం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ఇప్పటికే చెక్కులు సిద్ధం

- మిగతా 2వ పేజీలో



# క్షమాపణలు చెప్పాల్సిందే!

- టీటీడీ చైర్మన్, ఈవో, బోర్డు సభ్యులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక
- తిరుపతి బాధితులతో మాట్లాడినప్పుడు
- వారు చెప్పింది విని కన్నీళ్లొచ్చాయని వెల్లడి

**కాకినాడ:** తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనకు సంబంధించి టీటీడీ చైర్మన్, ఈవో, బోర్డు సభ్యులు క్షమాపణలు

- మిగతా 2వ పేజీలో



## కార్చిచ్చులకు 10 వేల నిర్మాణాలు ఆహుతి

3

## నేనూ మనిషినే.. దేవుడిని కాదు



3



## ఇకపై ప్రజలు సుప్రీంకోర్టును సందర్శించొచ్చు

## వ్యవసాయ యోగ్యమైన

# ప్రతి ఎకరాకు రైతు భరోసా

(మొదటి పేజీ తరువాయి)

సంబంధిత విభాగాల రికార్డుల్లో ఉన్న వివరాల ఆధారంగా అనర్హుల జాబితాలను తయారు చేయాలనీ, విలేజ్ మ్యాప్‌లతో పాటు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి, ధ్రువీకరించుకొని, ఆ వివరాలను గ్రామ సభల్లో పెట్టాలన్నారు. ప్రతి జిల్లాకు, ప్రతి మండలానికో నోడల్ ఆఫీసర్లను నియమించాలనీ, అధికారుల బృందాలు క్షేత్రస్థాయికి వెళ్లి అనర్హులను గుర్తించాలని ఆదేశించారు. శుక్రవారంనాడిక్కడి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రధానంగా రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల పథకాల అమలు, వివరాల సేకరణ, లబ్ధిదారుల జాబితాల తయారీపై చర్చించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, ప్రభుత్వ ప్రధాన సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుందనే నమ్మకం, విశ్వాసం కల్పించాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లపైనే ఉందన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ కుల గణన సర్వేను విజయవంతంగా పూర్తి చేసినందుకు అన్ని జిల్లాల కలెక్టర్లను ఆయన అభినందించారు.

కలెక్టర్లకు క్లాస్

కలెక్టర్లు ఎప్పటికప్పుడు తమ పనితీరును మెరుగుపరుచుకోవాలనీ. ఇప్పటికీ కొంతమంది కలెక్టర్లు ఆఫీసుల్లోనే కూర్చొని పని చేయాలనుకుంటున్నారని ఆక్షేపించారు. క్షేత్ర స్థాయి పర్యటనలకు వెళ్లాలనీ, సమస్యలు వచ్చినప్పుడు సమర్ధవంతంగా ఎదుర్కోవాలని దిశానిర్దేశం చేశారు. జనవరి 26 తర్వాత తానే స్వయంగా జిల్లాలో పర్యటిస్తూ, ఆకస్మిక తనిఖీలు చేస్తాననీ, ప్రభుత్వ వ్యవస్థలో ఎక్కడ నిర్లక్ష్యం కనిపించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. క్షేత్ర స్థాయి అధికారులను కూడా కలెక్టర్లు అప్రమత్తం చేయాలన్నారు. మహిళా ఐఏఎస్ అధికారులతో పాటు ఐపీఎస్ అధికారులు కూడా నెలలో ఒక్కసారైనా బాలికల హాస్టల్స్ విజిట్ చేయాలనీ, రాత్రిపూట అక్కడే బసచేసి విద్యార్థుల అవసరాలు, సమస్యలు తెలుసుకొని పరిష్కరించాలని సూచించారు.



### 26 నుంచి పథకాల అమలు

భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏండ్లయినందున ఈ జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలకు అత్యంత ప్రాధాన్యముందని తెలిపారు. అదే రోజున ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న నాలుగు పథకాల అమలుకు శ్రీకారం చుడుతున్నామన్నారు. రైతు భరోసాను ఎకరానికి రూ.12 వేలకు పెంచటంతో పాటు, భూమి లేని నిరుపేద కూలీ కుటుంబాలకు రూ.12 వేల నగదు సాయం అందించే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు చేస్తామన్నారు. పనికి ఆహారం పథకం ద్వారా ఏడాదిలో కనీసం 20 రోజులు పనిచేసిన కుటుంబాలకు ఈ స్కీం వర్తిస్తుందని చెప్పారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డులు, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామన్నారు. ఈ పథకాల అమలుకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ పథకాల్లో లబ్ధిదారుల ఎంపికకు సేకరించిన వివరాలు, తయారు చేసిన జాబితాలను గ్రామసభల్లోనే వెల్లడించాలని చెప్పారు.

### వన్ స్టేట్ వన్ రేషన్

%గతంలో ఉన్న అర్హత నిబంధనల ప్రకారమే రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు. ఒక వ్యక్తికి ఒకేచోట రేషన్ కార్డు ఉండాలన్నారు. ఒకే వ్యక్తికి వేర్వేరు ప్రాంతాల్లో రేషన్ కార్డులు ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వన్ రేషన్ వన్ స్టేట్ విధానాన్ని తీసుకురాబోతున్నామని చెప్పారు.

### ఇందిరమ్మ ఇండ్లు

గూడు లేని నిరుపేదలకు ఇళ్లను నిర్మించి ఇవ్వాలనేది తమ ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇప్పటికే ఇందిరమ్మ యాప్ ద్వారా గుర్తించిన 18.32 లక్షల మంది వివరాలను జిల్లాలకు పంపించామన్నారు. అందులో అత్యంత నిరుపేదలుగా గుర్తించిన వారికి మొదటి ప్రాధాన్యమివ్వాలని చెప్పారు. తొలి విడత నియోజకవర్గానికి 3,500 ఇండ్లను మంజూరు చేశామని, ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి జాబితాలను వెంటనే సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల ఆమోదంతో ఈ అర్హుల జాబితాను గ్రామసభల్లో ప్రచురించాలన్నారు.

### ఇదీ ప్రణాళిక..

ఈ నెల 11 నుంచి 15 లోగా పథకాల అమలుకు కావాల్సిన ప్రిపరేటరీ వర్క్ పూర్తి చేయాలని సీఎం సూచించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రుల సారథ్యంలో అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, నోడల్ అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. 24వ తేదీలోగా గ్రామ సభలు పూర్తి చేయాలని చెప్పారు.

## ఇరాన్ రాజధాని మార్పు! మక్రాన్‌కు మారుస్తున్నట్టు ప్రకటన



తమ దేశ రాజధానిని టెహ్రాన్ నుంచి దక్షిణ తీర ప్రాంత నగరం మక్రాన్‌కు మారుస్తున్నట్టు ఇరాన్ ప్రకటించింది. ఆర్థిక, పర్యావరణ సమస్యలు, అధిక జనాభా, నీటి కొరత, విద్యుత్తు కొరతల కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ దేశ అధికార ప్రతినిధి మొహజెరానీ తెలిపారు. సముద్ర ఆధారిత ఆర్థిక వ్యవస్థ కలిగిన రాజధానిని మక్రాన్‌లో నిర్మించేందుకు గల సాధ్యాసాధ్యాలపై అధ్యయనానికి రెండు మండళ్లను నియమించినట్టు ఆమె తెలిపారు. వివిధ రంగాల నిపుణుల సూచనలు, సలహాలను ఈ మండళ్లు విశ్లేషిస్తాయని చెప్పారు. అయితే రాజధాని మార్పు వెంటనే జరగదని ఆమె వెల్లడించారు. రాజధానిని మార్చడానికి భారీ ఆర్థిక వ్యయం, రవాణా సమస్యలు ఏర్పడతాయని విమర్శకులు తెలిపారు.

## ఎండల్లో 2024 రికార్డు



చరిత్రలో అత్యంత ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదైన ఏడాదిగా 2024 రికార్డులకు ఎక్కినట్టు ఐరోపా వాతావరణ సంస్థ కోపర్నికస్ ట్క్లెమేట్ చేంజ్ సర్వీస్ శుక్రవారం వెల్లడించింది. అంతర్జాతీయ వాతావరణాన్ని నమోదు చేయడం 1850లో ప్రారంభమైందని, అప్పటి నుంచి అత్యంత ఎక్కువ వేడి వాతావరణం గత ఏడాదే నమోదైనట్టు తెలిపింది మనుషులు శిలాజ ఇంధనాలు కాల్చడం ప్రారంభించడానికి ముందు(పూర్వ పారిశ్రామిక దశ) కాలమైన 1850-1900 సగటును పరిగణనలోకి తీసుకుంటే 2024 వార్షిక ఉష్ణోగ్రత సగటులో 1.60 డిగ్రీలు ఎక్కువగా నమోదయ్యిందని ప్రకటించింది. ఒక క్యాలెండర్ ఏడాది సగటులో పారిశ్రామిక పూర్వ స్థాయిల కంటే 1.5 డిగ్రీల ఉష్ణోగ్రత ఎక్కువగా నమోదు కావడం ఇదే మొదటిసారి అని తెలిపింది. 2024లో జనవరి నుంచి జూన్ వరకు అన్ని నెలలూ గతంలో ఆయా నెలల్లో నమోదైన ఉష్ణోగ్రతల రికార్డులను బ్రేక్ చేశాయని ఈ సంస్థ వెల్లడించింది.

# కేటీఆర్‌పై మరో కేసు

- ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారంటూ పోలీసుల ఫిర్యాదు
- బంజారాహిల్స్ ఠాణాలో కేటీఆర్‌తోపాటు మరో ఐదుగురు నేతలపై కేసు నమోదు



**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావుపై మరో కేసు నమోదైంది. పోలీసు విధులకు ఆటంకం కలిగించడంతోపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించి, ఒక గంటపాటు ట్రాఫిక్ రద్దీకి కారకులయ్యారంటూ కేటీఆర్‌పై బంజారాహిల్స్ ఠాణాలో కేసు నమోదు చేశారు. ట్రాఫిక్ ఎస్సై గోవర్ధన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు బీఎన్ఎస్ 221,292,126(2) రెడ్‌విత్ 3(5) సెక్షన్ల కింద కేసు నమోదుచేశారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫార్ములా-ఈ రేస్ కేసులో ఏసీబీ అధికారులు గురువారం విచారణకు పిలవడంతో కేటీఆర్.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్ 12లోని ఏసీబీ కార్యాలయానికి వెళ్లారు. తిరిగి అక్కడినుంచి సాయంత్రం సుమారు 5 గంటల ప్రాంతంలో బయలుదేరారు. ఆ సమయంలో తమతో మాట్లాడాలని మీడియా ప్రతినిధులు కేటీఆర్‌ను కోరారు. దీంతో కేటీఆర్ ప్రయాణిస్తున్న వాహనం నెమ్మదిగా వెళ్లింది. అయితే, బందోబస్తులో ఉన్న పోలీసులు ట్రాఫిక్ రద్దీ అవుతుందని, ముందుకు వెళ్లాలని కేటీఆర్‌కు సూచించారు. కేటీఆర్ తన వాహనాన్ని ఆపి మీడియాతో మాట్లాడుతూ.. ట్రాఫిక్‌జామ్ అయినా పట్టించుకోలేదని, ముందుకు వెళ్లమన్నందుకు పోలీసులతో వాగ్వాదానికి దిగారని కేసు నమోదు చేశారు. రోడ్డు నంబర్ 12లోకి వెళ్లిన తరువాత అదనంగా మరో 30 మంది పార్టీ కార్యకర్తలు చేరుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సంఘటనలో బీఆర్ఎస్ నేతలు బాల్క సుమన్, మన్నె గోవర్ధన్, గెల్లు శ్రీనివాస్, జయసింహ, క్రిశాంక్‌పై కూడా కేసు నమోదు చేశారు.

## శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో దిగజారిన భారత్ ర్యాంక్..!




ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్టుల జాబితాలో భారత్ 85వ స్థానంలో నిలిచింది. గత ఏడాది 80వ స్థానంలో ఉండగా.. ఈ సారి ఐదు స్థానాలు దిగజారింది. వీసా రహితంగా ట్రావెల్ చేయగలిగిన గమ్యస్థానాల ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ ఇండెక్స్ 2025 ఈ ర్యాంకింగ్స్‌ను ఇచ్చింది. మొత్తం 199 దేశాల్లో అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాను ప్రకటించింది. ఈ జాబితా ప్రకారం భారత పాస్‌పోర్టుతో 57 దేశాలకు వీసా లేకుండానే ప్రయాణించే వీలుంది. ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ ఇచ్చిన డేటా ఆధారంగా ఈ ర్యాంక్‌లను ప్రకటించింది. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన పాస్‌పోర్ట్‌ల జాబితాలో సింగపూర్ తొలి స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టు కలిగిన వారు వీసా లేకుండానే 195 దేశాలకు వెళ్లొచ్చు. సింగపూర్ తర్వాత జపాన్ రెండో స్థానంలో నిలిచింది. ఈ దేశ పాస్‌పోర్టుతో వీసా లేకుండానే 193 దేశాలను చుట్టేయొచ్చు. ఇక ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, దక్షిణ కొరియా, స్పెయిన్ దేశాలు మూడో స్థానంలో నిలిచాయి. ఈ దేశాల పాస్‌పోర్టుతో వీసా లేకుండా 192 దేశాలను సందర్శించొచ్చు. ఆ తర్వాత ఆస్ట్రియా (191), డెన్మార్క్ (191) దేశాలు తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.



## తిరుమలలో అత్యంత వైభవంగా స్వర్ణ రథం ఊరేగింపు

ఎమ్మెల్యేలు, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ , కేంద్ర విమానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కుటుంబ సభ్యులు, ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి దామోదర రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు. శివసేన ఎంపీ శ్రీకాంత్ షిండే, మాజీ సీఎం ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ సతీమణి వసుందర, బాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపిచంద్ , ప్రముఖ యోగా గురువు బాబా రాందేవ్ తదితరులు ఏడుకొండలవాడిని దర్శించుకున్నారు.

## 25 లక్షల నగదు.. కుటుంబంలో ఒకరికి జాబ్..తిరుపతి తొక్కిసలాట మృతుల కుటుంబాలకు టీటీడీ పరిహారం

(మొదటి పేజీ తరువాయి)

చేశామని చెప్పారు. రేపు బాధితుల ఇళ్లకు వెళ్లి చెక్కులు అందజేస్తామని పేర్కొన్నారు. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్టు ఉద్యోగమిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మృతుల కుటుంబాల్లోని పిల్లల విద్య ఖర్చులు టీటీడీనే భరిస్తుందని తెలిపారు. తొక్కిసలాట ఘటనపై ఇప్పటికే ఏపీ సీఎం చంద్రబాబు న్యాయ విచారణకు ఆదేశించారని బీఆర్ నాయుడు తెలిపారు. తప్పిదం ఎలా జరిగిందనే దానిపై విచారణ చేస్తున్నామని పేర్కొన్నారు. కావాలనే చేశారా అనే అంశంపై విచారణ చేయిస్తామని చెప్పారు. విచారణ త్వరగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఇలాంటి తొక్కిసలాట ఘటనలు మున్ముందు జరగకుండా చూస్తామని చెప్పారు. తొక్కిసలాట ఘటనకు సంబంధించి తప్పు చేసిన ఎవరినీ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. చిన్న చిన్న పొరపాట్లు జరిగాయని తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. బాధ్యులపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఏం మెసేజ్ ఇవ్వాలని అనుకుంటున్నారు..

(మొదటి పేజీ తరువాయి)

హరీశ్‌రావు గుర్తుచేశారు. కానీ తలవంచి దండాలు పెట్టడం.. అర్హత లేని, కనీసం ప్రజలతో వార్డ్ మెంబర్‌గా కూడా ఎన్నుకోబడని వ్యక్తులను రెడ్ కార్పెట్ వేసి తనతో తీసుకెళ్తూ చదువుకునే చిన్నారులతో సెల్యూట్లు చేయించటం ఇది దేనికి చిహ్నమని ప్రశ్నించారు. ఐఏఎస్ అధికారుల పనితీరును పర్యవేక్షించే %ఐశాు% ఇది గమనించటం లేదా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ముఖ్యమంత్రి కుటుంబ పాలన చేయటం ప్రజలు చూస్తూనే ఉన్నారని హరీశ్‌రావు అన్నారు. ఒక ఐఏఎస్ అధికారిగా ఆ చిన్నారులకు మీరేం సందేశం ఇవ్వదలచుకున్నారని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్‌జైన్‌ను ప్రశ్నించారు. ముఖ్యమంత్రి అన్నకు, సీఎం కుటుంబసభ్యులకు ఇలా రాచ మర్యాదలతో స్వాగతం పలకాలని ఏ చట్టం చెబుతుందని ప్రశ్నించారు. కుటుంబపాలన చేస్తూ అక్రమ కేసులతో పైశాచికానందాన్ని పొందుతున్న అబద్ధాల సీఎం రోజులు దగ్గర పడ్డాయని వ్యాఖ్యానించారు.

## క్షమాపణలు చెప్పాల్సిందే!

(మొదటి పేజీ తరువాయి)

చెప్పాల్సిందేనని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. జరిగిన తప్పిదానికి తానే క్షమాపణ కోరానని, చైర్మన్, పాలకమండలి సభ్యులు సహా అధికారులకు నామోషీ ఎందుకని ప్రశ్నించారు. ప్రజలంతా చూస్తున్నారని చైర్మన్, ఈవో, బోర్డుకు వేరే దారి లేదని పేర్కొన్నారు. జరిగిన దానికి తమకు బాధ్యత లేదని తప్పించుకుంటే ఎలా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురంలో నిర్వహించిన బహిరంగసభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. తిరుపతి తొక్కిసలాట ఘటనపై మరోసారి స్పందించారు. ఆ ఘటన తనను చాలా బాధించిందన్నారు. బాధితులు తనతో చెప్పిన మాటలు విన్నప్పుడు కన్నీళ్లు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి ఘటనతో తనకు సంబంధం లేకపోయినా.. ప్రజలను ఓట్లడిగి గెలిచినందున బాధ్యతగా క్షమాపణ చెప్పానని తెలిపారు. జరిగిన తప్పును దృష్టిలో పెట్టుకుని పాలకమండలి చైర్మన్, ఈవో, ఏఈవో, సభ్యులు ప్రెస్‌మీట్ పెట్టి క్షమాపణలు చెప్పాలన్నారు. తాను బాధ్యత మీదేసుకుని క్షమాపణ చెప్పినప్పుడు బోర్డు చైర్మన్, అధికారులకు క్షమాపణలు చెప్పడానికి నామోషీ ఎందుకని ప్రశ్నించారు. కచ్చితంగా బాధ్యత తీసుకోవాల్సిందేనని స్పష్టం చేశారు. “తొక్కిసలాటతో తమకు సంబంధం లేదని చైర్మన్, అధికారులు అంటే ఎలా? క్షమాపణ చెప్పడం నాకు సరదానా? నేను దోషిగా నిలబడాలా? ఈ ఘటనలో చనిపోయినవారు చాలా గొప్పవాళ్లు. ఎలా ఉందని అడిగితే తమను దేవుడే బయటకు తెచ్చాడని అంటున్నారు. ఒకరకంగా వారంతా పెద్దమనసుతో ఉన్నారు. ఆ మాటలు వింటుంటే నాకు కన్నీళ్లు వచ్చాయి. అలాంటప్పుడు వీరికి కాకపోతే ఇంకెవరికి క్షమాపణలు చెబుతాం” అని పవన్ అన్నారు. బాధితుల్లో ప్రతిఒక్కరి బాధ వింటే అర్థం అవుతుందని బోర్డు చైర్మన్, పాలకమండలి సభ్యులు, అధికారులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు. అందుకే వీరంతా ప్రజలకు క్షమాపణలు చెప్పి తీరాలని, వేరేదారి లేదని ఉద్ఘాటించారు. కూటమి ప్రభుత్వంలో తామందరం గెలిస్తేనే బోర్డు వచ్చిందనితెలిపారు. చేయని తప్పునకు జపాన్ ప్రధాని పార్లమెంట్‌లో క్షమాపణ చెప్పారని గుర్తు చేశారు.

## ఆరుగురు ప్రాణాలు తీసిన అధికారులను ఎందుకు కాపాడుతున్నారు : మాజీ మంత్రి రోజా



**అమరావతి :** తిరుపతిలో తొక్కిసలాట ఘటనకు బాధ్యులైన కీలక అధికారులపై చర్యలు తీసుకోకపోవడం దారుణమని వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా అన్నారు. తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు తీసిన వారిని ఎందుకు కాపాడుతున్నారని శుక్రవారం ఎక్స్ వేదిక ద్వారా ప్రశ్నించారు. ఈ ఘటన కు టీటీడీ చైర్మన్, ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఎస్పీ సుబ్బారాయుడు ప్రధాన కారణమని ఆరోపించారు. ప్రజల్లో ఆగ్రహం రావడంతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులపై చర్యలు కోసం అంగీకరించారని పేర్కొన్నారు. విధినిర్వహణలో పాలక మండలి, అధికారులు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. టీటీడీ చైర్మన్, ఈవో, అదనపు ఈవో లపై చర్యలు తీసుకోవాలని పవన్ కళ్యాణ్ ఎందుకు అడగటం లేదని ప్రశ్నించారు. సమాజంలో ఉన్న అభిప్రాయం తాను చెప్పడం ద్వారా ప్రజలు మెప్పు పొందటం చంద్రాబాబుకు ఇష్టమైన అధికారులపై చర్యలు కోరకుండా తన రాజకీయ ప్రయోజనాలు కాపాడుకుంటున్నారని పవన్ కల్యాణ్‌పై ధ్వజమెత్తారు. ఇదేనా మీ సనాతన ధర్మం..? ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి తిరుపతికి వేర్వేరుగా వచ్చారంటేనే మీ వ్యూహం అర్థమవుతుందని విమర్శించారు.




# దేవుడా నువ్వే కాపాడాలి

## స్వీయ రక్షణ కోసం హోమం చేశా

### డీకే శివకుమార్ వ్యాఖ్యలు

కర్ణాటక కాంగ్రెస్‌లో అంతర్గత పోరు జరుగుతున్నట్లు జోరుగా ఊహాగానాలు సాగుతున్న నేపథ్యంలో తనను తాను రక్షించుకునేందుకు హోమం నిర్వహించానని ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ వెల్లడించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం బెంగళూరులోని మల్లేశ్వరంలో గల వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మనశ్శాంతి, ప్రశాంతత కోసం తాను పూజలు చేస్తానని చెప్పారు. హోమాలు, యాగాలు, పూజలు చేయడం, రోజూ ఆలయాలను సందర్శించడం తనకు అలవాటని ఆయన చెప్పారు. శత్రువులను నాశనం చేయడానికి శివకుమార్ క్రతువులు జరిపించినట్టు కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి చేసిన ఆరోపణల గురించి విలేకరులు ప్రశ్నించగా తనకు మంచి జరగాలని కోరుతూ తాను రోజూ ప్రార్థనలు చేస్తానని డీకే చెప్పారు. తనను ఇబ్బంది పెట్టే వారి నుంచి రక్షణ ఇవ్వాలని ప్రార్థిస్తానని, ఇందులో దాచుకోవడానికి ఏమీ లేదని ఆయన స్పష్టం చేశారు. మీరు ఇబ్బంది పెట్టినా మీ నుంచి కూడా రక్షణ కల్పించాలని ప్రార్థిస్తానని ఆయన విలేకరులను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.



## మహారాష్ట్రలో బీజేపీ విజయానికి ఆర్ఎస్ఎస్ ప్రధాన కారణం.. శరద్ పవార్ ప్రశంస

ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)ను ఆయన ప్రశంసించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయానికి ఆ సంస్థ ప్రధాన కారణమని అన్నారు. ముంబైలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి శరద్ పవార్ మాట్లాడారు. గత ఏడాది నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడానికి ఆర్ఎస్ఎస్ పని విధానం, దాని దూకుడు, హిందూత్వ ప్రచారం వంటివి కీలక స్తంభాలని తెలిపారు. అందుకే 149 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 132 సీట్లు గెలుచుకున్నదని అన్నారు. కాగా, అంకితభావంతో పనిచేసే ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు బీజేపీ విజయానికి ఒక ఉదాహరణ అని శరద్ పవార్ తెలిపారు. అట్టడుగుస్థాయి వరకు ఆ సంస్థ కీలకంగా పని చేసిందని ఆయన కొనియాడారు. 17 కొత్త కార్పొరేషన్ల ఏర్పాటు, ఇతర వెనుకబడిన తరగతుల (ఓబీసీ) ఓటు బ్యాంకు విశ్వాసాన్ని బీజేపీ తిరిగి పొందడం కూడా ఎన్డీయే విజయానికి కారణాలని అన్నారు.



## ఇకపై ప్రజలు సుప్రీంకోర్టును సందర్శించొచ్చు

సామాన్య ప్రజలు సుప్రీంకోర్టును సందర్శించేందుకు అవకాశం వచ్చింది. ప్రతి నెలా ఒకటో, మూడో శనివారాల్లో ప్రజలు సుప్రీంకోర్టును సందర్శించవచ్చు. అయితే, ఆ రోజుల్లో ప్రభుత్వ సెలవులు ఉంటే ఈ అవకాశం ఉండదు. ప్రజలకు మరింత చేరువ కావడంతోపాటు సుప్రీంకోర్టు పట్ల వారికి అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ అవకాశం కల్పిస్తున్నట్లు ఓ అధికారి తెలిపారు. ఈ భవనంలోని ప్రతి విభాగం గురించి, దాని చారిత్రక విశిష్టత గురించి అధికారులు తెలియజేస్తారన్నారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు తీసుకెళ్లి, చూపిస్తారని తెలిపారు. ముందుగా ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడం తప్పనిసరి.

## విశాఖ వందేభారత్‌కు అదనపు బోగీలు




సంక్రాంతి పండుగ నేపథ్యంలో సికింద్రాబాద్- విశాఖపట్నం-సికింద్రాబాద్ స్టేషన్ల మధ్య నడుస్తున్న వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైలుకు దక్షిణ మధ్య రైల్వే అదనపు బోగీలను చేర్చింది. ప్రస్తుతం 16 బోగీలుండగా 20కి పెంచినట్టు శుక్రవారం రైల్వే అధికారులు తెలిపారు. ప్రస్తుతం మొత్తం 1128 సీట్లు ఉండగా అదనపు బోగీల జోడింపుతో సీట్ల సంఖ్య 1440 వరకు పెరిగిందని తెలిపారు.

# నేనూ మనిషినే.. దేవుడిని కాదు

### పొరపాట్లు చేసి ఉండొచ్చు.. దురుద్దేశంతో చేయను
### సాధారణ విద్యార్థినే.. పరీక్షలంటే పారిపోయేవాడిని
### ఎప్పుడూ కంఫర్ట్ జోన్‌లో జీవించలేదు
### మొదటి పాడ్‌కాస్ట్‌లో ప్రధాని నరేంద్ర మోదీ





తానూ మనిషినేనని.. దేవుడిని కాదని, పొరపాట్లు చేసి ఉండొచ్చు కానీ దురుద్దేశంతో మాత్రం తప్పులు చేయనని ప్రధాని మోదీ పేర్కొన్నారు. జెరోడా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్‌తో మోదీ మొదటి పాడ్‌కాస్ట్ శుక్రవారం విడుదలైంది. ఇందులో తన బాల్యం, రాజకీయ జీవితం, అనుభవాల గురించి మోదీ మాట్లాడారు. గుజరాత్ ముఖ్యమంత్రిగా గతంలో తాను చేసిన వ్యాఖ్యల గురించి మోదీ స్పందిస్తూ.. 'నేను సున్నితంగా మాట్లాడలేదు. తప్పులు జరుగుతాయి. నేనూ మనిషినే, దేవుడిని కాదు' అని అన్నారు. గోద్రా ఘటనలో మృతదేహాలు చూసి చాలా భావోద్వేగానికి గురయ్యానని, ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నందుకు అదుపు చేసుకున్నట్టు చెప్పారు. తనకు అమెరికా వీసా ఇచ్చేందుకు నిరాకరించడం దేశానికి, ఎన్నికైన ప్రభుత్వానికి అవమానంగా భావించానని గుర్తుచేసుకున్నారు.

**ప్రపంచం మనల్ని విశ్వసిస్తోంది..**

ప్రపంచంలో జరుగుతున్న యుద్ధాలపై స్పందిస్తూ.. 'మనలో ద్వంద్వ నీతి లేనందున ప్రపంచం మనల్ని విశ్వసిస్తోంది. శాంతి వైపు, తటస్థంగా మేము ఉంటామనే మాట రష్యా, ఉక్రెయిన్, ఇరాన్, పాలస్తీనా, ఇజ్రాయెల్‌లో చెప్పాను. వారికి నాపై నమ్మకం ఉంది.' అని వ్యాఖ్యానించారు. గాంధీ, సావర్కర్ గురించి మాట్లాడుతూ.. వారిద్దరి దారులు వేరైనా, భావజాలం మాత్రం స్వాతంత్ర్యాన్ని సాధించడమేనని చెప్పారు. 'దేశమే ప్రధానం' అనేదే రాజకీయాల్లో తన భావజాలమని తెలిపారు.

**కష్టాలే నాకు విశ్వవిద్యాలయం**

తానెప్పుడూ కంఫర్ట్ జోన్‌లో జీవించలేదని, ప్రమాదాన్ని ఎదుర్కొనే సామర్థ్యం తనలో ఎక్కువ ఉంటుందని, ఇంతవరకు దానిని పూర్తిగా వినియోగించలేదని చెప్పారు. చిన్నప్పుడు తాను సాధారణ విద్యార్థినేనని, పరీక్షలంటే పారిపోయే వాడినని, ఎలాగోలా పాస్ అయ్యేవాడినని చెప్పారు. యుక్త వయసులోనే ఇల్లు వదిలేశానని, తన వారందరితోనూ సంబంధాలు కోల్పోయానన్నారు.

# కార్చిచ్చులకు 10 వేల నిర్మాణాలు ఆహుతి



అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లో చెలరేగిన రెండు కార్చిచ్చుల ధాటికి ఇప్పటి వరకు 10 మంది చనిపోయారని, 10 వేల నిర్మాణాలు దగ్ధమయ్యాయని అధికారులు గురువారం తెలిపారు. కొత్త కార్చిచ్చు వేగంగా వ్యాప్తి చెందు తుండటంతో మరింత మంది ప్రజలు అక్కడి నుంచి తరలి వెళ్లాలని వారు విజ్ఞప్తి చేశారు. సాన్ ఫెర్నాండో లోయలో మధ్యాహ్నం ప్రారంభమైన కొత్త కెన్నెత్ దావానలం సాయంత్రానికి పక్కనున్న వెంచురా కౌంటీకి వ్యాపించిందని వెల్లడించారు. బలమైన గాలులు తోడు కావడం వల్ల మంటలు వేగంగా వ్యాపిస్తున్నాయని, శుక్రవారం ఉదయానికి ఇవి మరింత బలపడొచ్చని లాస్ ఏంజెల్స్ మేయర్ కరెన్ బస్ తెలిపారు. కెన్నెత్ కార్చిచ్చుకు కారణమని భావిస్తున్న నిరాశ్రయుడిని పోలీసులు గురువారం అదుపులోనికి తీసుకున్నారు. మరోవైపు కార్చిచ్చు కారణంగా ఖాళీ అయిన సంపన్నుల ఇండ్లను దోచుకోవడానికి దొంగలు ఎగబడుతున్నారు. ఇప్పటికే 20 మంది దొంగలను అరెస్ట్ చేశారు.

## మస్క్ మానసిక స్థితి సరిగాలేదు!

### ఆత్మకథా రచయిత వెల్లడి



టెక్ కుబేరుడు, టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ మానసిక ఆరోగ్యం, ఆలోచనా శక్తిపై ఆయన ఆత్మకథా రచయిత సేట్ అబ్రంసన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మస్క్ ప్రభావం, ఆయన చర్యలు అమెరికాకు ప్రమాదకర పరిస్థితిని తెచ్చిపెట్టగలవని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా హెచ్చరించారు. మస్క్ మానసిక రోగిగా మారుతున్నారని ఆరోపిస్తూ అమెరికా ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోవాలని కోరారు. మస్క్ ప్రవర్తనను గత రెండేళ్లుగా చాలా దగ్గర నుంచి తాను చూశానని అబ్రంసన్ తెలిపారు. మానసిక అనారోగ్యం, అధిక మోతాదులో మందుల వాడకం, తీవ్ర ఒత్తిడి వంటి సమస్యలను మస్క్ ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు. ఎలాన్ మస్క్ నుంచి అమెరికాను రక్షించాలంటూ అబ్రంసన్ పిలుపునిచ్చారు.

# ట్రంప్ దోషే.. కానీ శిక్ష లేదు




పోర్న్ స్టార్‌కు అక్రమంగా నగదు చెల్లించాడనే ఆరోపణల్లో అమెరికా కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దోషిగా తేలినా శిక్ష మాత్రం పడలేదు. ఈ కేసులో ఇప్పటికే ట్రంప్‌పై అభియోగాలు నిరూపితమయ్యాయి. న్యూయార్క్ జడ్జి జువాన్ మెర్చాన్ శుక్రవారం తుది తీర్పు ఇచ్చారు. ట్రంప్‌ను దోషిగా పేర్కొన్న న్యాయమూర్తి.. జైలుశిక్ష, జరిమానా విధించలేదు. ఈ మేరకు 'అన్‌కండీషనల్ డిశ్చార్జ్' చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ కేసులో దోషులకు నాలుగేండ్ల వరకు జైలు శిక్ష విధించవచ్చు. అయితే, అమెరికా అధ్యక్షుడిగా పని చేసిన వ్యక్తికి చట్టానికి అతీతంగా ఉండే న్యాయపరమైన రక్షణ కారణంగా ట్రంప్‌నకు శిక్ష విధించలేదు. తనకు ఎలాగూ శిక్ష పడదనే కారణంతో ట్రంప్ కోర్టుకు కూడా హాజరుకాలేదు. కాగా, ఒక కేసులో దోషిగా తేలి అమెరికా అధ్యక్షుడు కాబోతున్న మొదటి వ్యక్తిగా డొనాల్డ్ ట్రంప్ నిలవనున్నారు.

## కర్ణాటకలో మళ్లీ బీర్ల ధరల బాదుడు!

కర్ణాటకలో బీర్ల రుచి చేదెక్కనుంది! వాటి ధరల పెంపునకు సంబంధించి శుక్రవారం సిద్ధరామయ్య సర్కారు తుది నోటిఫికేషన్ జారీ చేసింది. సీఎం అంతిమ నిర్ణయం తీసుకొంటే ఈ నెల 20 నుంచే ఈ ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని ఎక్సైజ్ శాఖ మంత్రి తిమ్మాపూర్ తెలిపారు. దీంతో ఈ సారి ధరలు పెరిగితే ఏడాది వ్యవధిలో మూడోసారి వినియోగదారులపై కాంగ్రెస్ సర్కారు ధరల భారం మోపినట్టవుతుంది. తాజా నోటిఫికేషన్ ప్రకారం ధరలు అమలైతే బీర్ల ధరలు ఏకంగా 10-20 శాతం పెరుగుతాయి. ధరలు ఇలా పెరిగితే తమ వ్యాపారాలు దెబ్బ తింటాయని, దాని ప్రభావం పర్యాటకంపైనా పడుతుందని బీర్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆందోళన వ్యక్తం చేసింది.

# కొత్త ఏడాదిలోనూ కోతలే!

### భారీగా లేఆఫ్స్ ప్రకటిస్తున్న కంపెనీలు
### జాబితాలో మైక్రోసాఫ్ట్, అమెజాన్, బోయింగ్, వాషింగ్టన్ పోస్ట్ సంస్థలు
### ఏఐ రాక, ఖర్చులు తగ్గించుకోవడానికే



కృత్రిమ మేధ (ఏఐ) రాక, ఖర్చులను తగ్గించుకోవాలన్న ఉద్దేశం, మాంద్యం భయాలు వెరసి కొత్త ఏడాదిలోనూ కొలువుల కోత కొనసాగుతున్నది. రానున్న ఐదేండ్లలో తమ ఉద్యోగులను పెద్దమొత్తంలో తొలగించనున్నట్టు 41 శాతం కంపెనీలు పేర్కొన్నట్టు వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్ (డబ్ల్యూఈఎఫ్) ఓ నివేదికలో వెల్లడించింది. ప్రధాన రంగాల్లోకి ఏఐ ప్రవేశించడమే దీనికి కారణంగా వివరించింది. కాగా, 2025లోనూ ఉద్యోగాల కోత ఉంటుందని ఇప్పటికే పలు సంస్థలు ప్రకటించడం ఆందోళన కలిగిస్తున్నది. ఐటీ, మీడియా, ఫైనాన్స్, తయారీ, రిటైల్ తదితర రంగాల్లో ఉద్యోగుల తొలగింపు ఎక్కువగా ఉండనున్నట్టు నివేదికలు చెప్తున్నాయి.

**మైక్రోసాఫ్ట్ (సాఫ్ట్‌వేర్):** కొత్త నైపుణ్యాలను ప్రదర్శించని ఉద్యోగులను తొలగించనున్నట్టు ప్రకటించింది. 2,28,000 మంది సంస్థలో పనిచేస్తుండగా 1 శాతం మందిని ఇంటికి పంపించనున్నట్టు వెల్లడించింది.

**అమెజాన్ (ఈ-కామర్స్):** మేనేజ్‌మెంట్ స్థాయిల్లోని 14 వేల మందిని తొలగించనున్నట్టు ప్రకటించింది. ఏఐ టూల్స్ వినియోగాన్ని పెంచనున్నట్టు తెలిపింది. బోయింగ్, స్పిరిట్ ఎయిర్‌లైన్స్ కూడా తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించనున్నట్టు ప్రకటించాయి.

**బ్లాక్‌రాక్ (ఇన్వెస్ట్‌మెంట్):** వ్యూహాత్మక కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని 200 మందికి పింక్ స్లిప్ ఇవ్వనున్నట్టు కంపెనీ ప్రకటించింది. ఏఐతో ఆ స్థానాలను భర్తీ చేయనున్నట్టు తెలిపింది.

**బ్రిడ్జ్‌వాటర్ (ఇన్వెస్ట్‌మెంట్):** పొదుపు చర్యల్లో భాగంగా మొత్తం స్టాఫ్‌లో 7 శాతం మందిని తొలగించనున్నట్టు ప్రకటించింది.

**వాషింగ్టన్ పోస్ట్ (మీడియా):** కరోనా సంక్షోభం కారణంగా ఖర్చులతో పాటు నష్టాలను తగ్గించుకోవడానికి తమ స్టాఫ్‌లో 4 శాతం మందిని తొలగిస్తున్నది.

**అసోసియేటెడ్ పోస్ట్ (మీడియా):** నష్టాలను తగ్గించుకోవడానికి 8 శాతం మందిని తొలగించనున్నట్టు ప్రకటించింది.

**యాలీ (ఫైనాన్స్):** తమ సంస్థలోని మొత్తం 11 వేల మంది ఉద్యోగుల్లో 500 మందిని తొలగించనున్నట్టు ప్రకటించింది. కంపెనీ భవిష్యత్తు లక్ష్యాలను దృష్టిలోఉంచుకొని ఈ నిర్ణయం తీసుకొన్నట్టు తెలిపింది.



## బండి వెంకటేష్ కుటుంబానికి అండగా నిలిచిన తోటి గుమస్తాలు.

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10:**

శుక్రవారం: జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన బండి వెంకటేష్ అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా పట్టణంలో గుమాస్తాగా విధులు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్న క్రమంలో డిసెంబర్ మూడో తేదీన అనారోగ్యంతో మృతి చెందాడు తోటి గుమస్తా మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న సంఘం అధ్యక్షులు పోసాల వెంకన్న ఆధ్వర్యంలో గుమస్తాలు అందరు కలిసి అర్థి దారుల సహాయంతో (53 000) వేల రూపాయలు జమ చేసి అట్టి రూపాయలను మృతుని కుమార్తె అయిన అన్విత శ్రీ పేరుమీద పోస్ట్ ఆఫీస్ లో సుకన్య సమృద్ధి యోజన పథకం లో ఫిక్స్ డిపాజిట్ చేసిన బాండును కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమతో కలిసి పనిచేసిన గుమస్తా వెంకటేష్ కుటుంబానికి తాము ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు మృతుని కుటుంబానికి కుమార్తెలు చేయుట అందించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో గుమాస్తాల సంఘం అధ్యక్షులు పోసాల వెంకన్న తో పాటు అర్తీదారులు, గుమస్తాలు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## హుజురాబాద్ అభివృద్ధికి సహకరిస్తా

**కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్.**

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10:**

శుక్రవారం. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను శుక్రవారం కరీంనగర్ లోని ఆయన నివాసంలో కలిసిన హుజురాబాద్ నియోజకవర్గం ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్ బిజెపి జమ్మికుంట మండల అధ్యక్షుడు సోంపల్లి సంపత్ రావు లు సంజయ్ కుమార్ తో మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గానికి అభివృద్ధి పనుల కోసం మరిన్ని నిధులు కేటాయించాలని కోరారు సానుకూలంగా స్పందించిన సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఈజీఎస్ నిధుల కింద కేటాయించిన పనులే కాకుండా మరిన్ని అభివృద్ధి పనులకు నిధులు సమకూర్ ఎలా చేస్తానని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం ప్రణాళికలు చేయాలని అదేవిధంగా స్థానిక సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని అప్పుడే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ గెలుపొందే అవకాశం ఉంటుందని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి, స్వామి వివేకానంద జయంతి

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10:**

శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ముందస్తు సంక్రాంతి, స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు. డ్రాయింగ్, స్పీచెస్, ఎస్సే రైటింగ్, తోపాటు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ వేడుకలలో, హరిదాసు, రైతు వేషధారణ లో చిన్నారులు పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ చిట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి పాఠశాల సమితి అధ్యక్షులు ఆవాల రాజిరెడ్డి ,కార్యదర్శులు ఆకుల రాజేందర్, దాసరి రవీందర్, లో పాల్గొన్నారు విద్యార్థిని విద్యార్థులు వేసిన ముగ్గులను విన్యాసాలను తిలకించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానాచార్యులు గుడికందుల సుదర్శన్, మరియు ఆచార్యులు ,పోషకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ఏకాదశి సందర్భంగా కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ప్రత్యేక పూజలు

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి వినోద్ :-**

వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా న్యూ మీర్జాలగూడ లోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వారి అనుగ్రహంతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సిరిసంపదలతో వర్ధిల్లాలని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# వృద్ధాప్య పెన్షన్ల కోసం కళాకారుల పడిగాపులు

### దశాబ్దం గడిచిన.. జాడలేని పెన్షన్లు..

### పరిశీలించాలని జూపల్లిని కోరిన కృపాదానం

**హైదరాబాద్, జనవరి,10**

దశాబ్ద కాలంగా వృద్ధాప్య పెన్షన్లు లేక గ్రామీణ కళాకారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కరీంనగర్ ఫోక్ ఆర్ట్స్ అకాడమీఅధ్యక్షుడు గుంద్ర కృపాదానం ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ రవీంద్ర భారతిలో శుక్రవారం తెలంగాణ భాష, సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో జరిగిన సాహిత్య, సాంస్కృతిక, కళాకారుల సమ్మేళనంలో మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. దశాబ్దం గడుస్తున్నప్పటికీ, కళాకారుల పెన్షన్లకు సంబంధించిన ఉత్తర్వులు వెలువలేకపోవడంతో, రాష్ట్రం లో 2000 మంది కళాకారులు వీటికోసం పడి కాపులుపడాల్సి వస్తోందని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. కళాకారులకు కేంద్ర ప్రభుత్వం రూ. 6వేలు ఇస్తుండగా, ఆ సౌలభ్యాన్ని కూడా కళాకారులు వినియోగించుకొనే అవకాశం లేకుండా పోయిం దన్నారు. కళాకారులు కేంద్ర ప్రభుత్వ పెన్షన్ కు



దరఖాస్తు చేయాలంటే రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ ధ్రువీకరణ తప్పనిసరి అయింది అన్నారు. కళాకారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ ఇస్తేనే, కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు మార్గం ఏర్పడుతుందన్నారు. ఇందుకోసం అదనపు బడ్జెట్ కేటాయింపులు అవసరం లేదని, రాష్ట్ర ప్రభుత్వం సాంస్కృతిక శాఖకు కేటాయించే బడ్జెట్లోనే కళాకారులకు పెన్షన్ మంజూరు చేయవచ్చన్నారు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ గృహాలలో కళాకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రాచీన జానపద కళారూపాలనుకాపాడేందుకు, సంబంధిత ప్రదర్శనలు ఇచ్చే కళాకారులకు అవసరమైన వేషధారణ కోసంసాంస్కృతిక శాఖ ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంతో పాటు, ఇతర రాష్ట్రాలలోని సుదూర ప్రాంతాలకు కళా ప్రదర్శనల నిమిత్తం వెళ్లే కళాకారులకుఆ ఒక్క సందర్భంలోఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించాలన్నారు.ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొంటున్న కళాకారులకుఇస్తున్న పారితోషికాన్ని రూ. మూడు వేలకు పెంచాలని ఆయన మంత్రిని కోరారు.ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనే కళాకారులు, సంస్థలకు బిల్లులు45 రోజుల కాలవ్యవధిలో అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బడ్జెట్ కేటాయింపులు లేక కళాకారులుఏళ్ల తరబడి బిల్లుల కోసం వేచి చూడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. జిల్లా కేంద్రాలలో సాంస్కృతిక వ్యవహారాలు గతంలో సమాచార పౌర సంబంధాల శాఖ అధికారులు పర్యవేక్షించే వారని,ఆ శాఖలో సిబ్బంది లేకపోవడం వల్ల ప్రతి పనికి కళాకారులురాష్ట్ర రాజధాని వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.దీనిని నివారించేందుకు జిల్లా స్థాయిలో సాంస్కృతిక సమన్వయకర్తను నియమించాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీ వేంకటేశ్వర స్వామి (పాత) దేవస్థానం సప్త ద్వారాల వెనుక స్వామి వారి దర్శనం

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,**

స్థానిక పారుపల్లి వీధి సిద్దిపేట లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి సేవా సమితి వారి ఆధ్వర్యములో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ప్రత్యేక అలంకరణ లో ఉన్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారినీ భక్తి శ్రద్ధలతో దర్శనం చేసుకొని కమిటీ వారు ఏర్పాటు చేసిన లడ్డూ మరియు పులిహోర ప్రసాదం అందజేశారు..ఈ సందర్భముగా ఆలయ అధ్యక్షులు మాంకాల నవీన్ కుమార్ సమితి అధ్యక్షులు గంప శ్రీనివాస్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా శ్రీ వెంకటేశ్వర స్వామి సేవాసమితి ఏర్పాటు చేసుకొని అందులో గల సభ్యుల సహకారంతో ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఉత్తర ద్వారం ఏర్పాటు చేసి భక్తులకు ప్రత్యేక అలంకరణ దర్శనం ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేయడం జరిగింది ఈ పర్వదినం రోజున ఆలయానికి ఉత్తర ద్వారం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి సప్త ద్వారాల వెనుక ప్రత్యేక అలంకరణ లో ఉన్న స్వామివారిని అదే సమయములో శ్రీ భూనీల సమేత లక్ష్మీ వేంకటేశ్వర స్వామిని మరియు గోదాదేవి అమ్మవారి నీ దర్శించుకున్నారు వచ్చిన భక్తులందరికీ సమితి పక్షాన తీర్థం, లడ్డు మరియు పులిహోర ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమం భక్తుల ఆర్థిక సహకారముతో నిర్వహించాం అని వారికి వారి కుటుంబ సభ్యులకు ఆ స్వామి వారు ఆశీస్సులు ఎల్లవేళలల ఉండాలని కోరుకుంటూ వారికి



ప్రత్యక్షముగా పరోక్షంగా సహకరించిన వారి అందరికీ మరియు స్వామివారి అలంకరణ చేసిన శేషు గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఆలయ కమిటీ, సమితి కమిటీ పుల్లూరి శ్రీనివాస్, గంప కృష్ణమూర్తి అర్వపల్లి హరికిరణ్, రాజేంద్రప్రసాద్ మహేష్ వీరేశం రవి సత్యనారాయణ శివకుమార్ దామోదర్ సంతోష్ గౌరీ శంకర్ శ్రావణ్ కుమార్ రమేష్ మోనయ్య లక్ష్మణ్ ఆలయ ప్రధాన అర్చకులు కే నరసింహాచారి , మహిళా గోష్టి సభ్యులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



స్థానిక రామ్ నగర్ లోని వేదం ఉన్నత పాఠశాలలో సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి.చిన్నారులకు భోగి పల్లి పోయేగా మిగతా విద్యార్థినిలు ముగ్గులతో పాఠశాల ఆవరణ రంగుల హరివిల్లుగా తీర్చిదిద్దారు. ముగ్గుల పోటీలా గెలిచిన విద్యార్థిలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ఆత్మవిశ్వాసం, దృఢ సంకల్పం విజయానికి తొలి మెట్టు

హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గంజ్ హై స్కూల్ లో స్వామి వివేకానంద 162వ జయంతిని పురస్కరించుకొని "వివేకానం దుడి జీవితం నేటి యువతకు ఆదర్శం "అనే అంశంపై వ్యాసరచన మరియు ఉపన్యాస పోటీలు నిర్వహించినట్లు సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్ తెలిపారు. ఈ సందర్భంగా సాగర్ మాట్లాడుతూ దృఢ సంకల్పం, ఆత్మవిశ్వాసం విజయానికి తొలిమెట్టు అని యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన మహెూన్నత వ్యక్తి వివేకానందుడు అని కొనియాడారు. "లేవండి మేల్కొనండి గమ్యం చేరేవరకు ఆగకండి", బలమే జీవనం – బలహీనతే మరణం", ఇలాంటి వందల సూక్తులు మనకు ఒక దిక్సూచి లా ఉన్నాయి అందులో కొన్ని మనం ఆచరించిన మన జీవితం ఆదర్శప్రాయంగా ఉంటుందని తెలిపారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన 8 మంది విద్యార్థులకు డిక్షనరీ లు మరియు పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి వివేకానందుడి పుస్తకం "యువత మేలుకో" అనే ప్రత్యేక సంచికను బహుమతి గా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు స్వరూప రాణి, ప్రవీణ్ కుమార్ మరియు సంస్థ సభ్యులు G. శ్రీధర్ రెడ్డి, K. వేణు గోపాల్ శర్మ, హిమసాయి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆస్తి పన్నుల వసూళ్లలో రాష్ట్రంలో మొదటి స్థానం జమ్మికుంట

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10: శుక్రవారం:**

ఆస్తి పన్ను వసూళ్ల లో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం జమ్మికుంట మున్సిపాలిటీ కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ మొహమ్మద్ అయాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఆస్తి పన్ను వసూల్లో జమ్మికుంట మున్సిపాలిటీ రాష్ట్రస్థాయిలో మొదటి వరుస సాధించినందుకు. చైర్మన్. వైస్ చైర్మన్. పాలకవర్గానికి, పట్టణ ప్రజలకు, నాయకులకు, పత్రికా మిత్రులకు, కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ ధన్యవాదాలు తెలిపారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్ లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మొహమ్మద్ ఆయాజ్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి చెందిన పన్నుల వసూళ్లలో రాష్ట్రంలోనే ముందు వరసలో జమ్మికుంట మున్సిపాలిటీ ని నిలిపిమని అన్నారు, నల్ల బిల్లు వసూలు లో రాష్ట్రంలో మూడో స్థానం. భువన్ లో 100% పూర్తి చేసుకొని నాలుగో స్థానంలో నిలిచామ నీ ఇంకా పనులు చెల్లించేవారు ఉన్నారని వచ్చే నెల చివరి వరకు పూర్తిస్థాయిలో పన్నులు వసూలు చేయాలని కమిషనర్ ఆయాజ్ అన్నారు మార్చి నెల చివరి వరకు 100% వసూలు



చేయాలని చెప్పారు పన్నుల వసూలు సహకరించిన మున్సిపల్ చైర్మన్. వైస్ చైర్మన్ పాలకవర్గానికి. మున్సిపల్ అధికారులకు సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్. జి రాజిరెడ్డి. రెవెన్యూ ఇన్స్పెక్టర్ భాస్కర్. వార్డు ఆఫీసర్లు. బిల్ కలెక్టర్లు. పలువురు సిబ్బందితో పాటు తదితరులు పాల్గొన్నారు.

# 2 లక్షల మందితో కరీంనగర్‌లో స్వదేశీ మేళా

## ఫిబ్రవరి 11 నుండి 16 వరకు...

## స్వదేశీ ఉత్పత్తుల మార్కెటింగ్ పై అవగాహన

## మేళా గౌరవాధ్యక్షులుగా కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, జనవరి, 10**

స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో వచ్చే నెల 11 నుండి 16 వరకు కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో 'స్వదేశీ మేళా' కార్యక్రమాన్ని నిర్వహించ నున్నారు. 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను ప్రదర్శించనున్నారు. 250కి పైగా స్టాల్స్ ను ఏర్పాటు చేయనున్నారు. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ స్వదేశీ మేళా గౌరవాధ్యక్షులుగా, కన్వీనర్‌గా చల్మెడ రాజేశ్వర రావు, కో కన్వీనర్లుగా గంప వెంకట్, కళ్లెం వాసుదేవరెడ్డి, తెలంగాణ కన్వీనర్‌గా ముక్కా హరీష్ బాబు కొనసాగనున్నారు. శుక్రవారం ఎంపీ కార్యాలయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా 'స్వదేశీ మేళా' బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ముక్క హరీష్ బాబు, కల్లెం వాసుదేవ రెడ్డి, చీటి మాధవరావు, దామోదర్ రెడ్డి, సత్యనారాయణరెడ్డి, డాక్టర్ పుల్లెల పవన్ కుమార్, రతీశ్ ముస్త్యాల, గంప సాయి క్రిష్ణ, డాక్టర్ అమర్ నాథ్, డాక్టర్ సతీష్ కుమార్, విజయ రఘురామరాజు, గోపీ క్రిష్ణ, నాగమల్ల వేణు మాధవ్, మునీందర్, మేచినేని దేవేందర్ రావు, లక్ష్మణ్ రావు, చీటి సంతోష్, పోగుల తిరుపతి, కేబీ శర్మ, కుమర్మరికుంట సుధాకర్, సీఏ వెన్నమ మల్లేశం, ముక్క ఆదిత్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ,దాదాపు 2 లక్షల మంది నిర్వహించే స్వదేశీ మేళాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆత్మనిర్భర్ భారత్ లో భాగంగా పెద్ద ఎత్తున స్వదేశీ ఉత్పత్తులను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా స్వదేశీ మేళాను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగాల కోసం ప్రయత్నించే స్థాయి నుండి సొంతంగా స్వదేశీ ఉత్పత్తులను తయారు చేస్తూ పది మందికి ఉద్యోగాలిచ్చే స్థాయికి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ముక్కా హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ మేళాలో భాగంగా ఫిబ్రవరి 11న 5 వేల మందితో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. వందకుపైగా కంపెనీలు ఈ మేళాలో పాలుపంచు కుంటాయన్నారు. దీంతోపాటు సాంస్క్రతిక కార్యక్రమాలుం టాయన్నారు. భారతీయత, సనాతన ధర్మంపైనా, సనాతన ధర్మం ఉట్టిపడేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. అట్లాగే గ్రామీణ క్రీడలను ప్రోత్సహించ డానికి కబడ్డీ, ఖోఖో వంటి ఆటలను కూడా నిర్వహిస్తామన్నారు. వాసుదేవరెడ్డి మాట్లాడుతూ.. ప్రతిరోజు ఉదయం 10 నుండి 12.30 గంటల వరకు 3 వేల మందితో వివిధ అంశాలపై సదస్సులు నిర్వహిస్తామన్నారు.





## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్):-**

మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత మైనంపల్లి హనుమంతరావు జన్మదినం సందర్భంగా... ఆయన అనుచరులు, అభిమానులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని వినాయక నగర్ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో ఒక నిరుపేద కుటుంబానికి పెళ్లి ఖర్చుల నిమిత్తం మైనంపల్లి జన్మదిన సందర్భంగా పదివేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పిట్టల నాగరాజు మాట్లాడుతూ ఒక నాయకుడి జన్మదిన పదిమందికి ఉపయోగకరంగా ఉండేటట్లు జరుపుకోవడాన్ని పలువురు ప్రజలు అభినందించారు అన్నారు. నీరు పేదలకు అనునిత్యం అండగా ఉండే మైనంపల్లి హనుమంతరావు ఆయురారోగ్యాలతో జీవించాలని మరిన్ని ఉన్నత పదవులు అధిష్టించాలని పిట్టల నాగరాజు భగవంతుడు ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఆర్ గ్రూప్ సభ్యులుపాల్గొన్నారు.

## చెరువుల మరమ్మత్తులపై ప్రధాన దృష్టి

### ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్

**ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ జనవరి 10)**

నియోజకవర్గంలో భారీ వర్షాలతో దెబ్బతిన్న చెరువులకు మరమ్మత్తులు చేపట్టి, రైతాంగానికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. శుక్రవారం తానూర్ మండలంలోని బెల్ తరోడ గ్రామంలో 47 లక్షల రూపాయల నిధులతో చెరువు మరమ్మత్తు నిర్మాణ పనులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. చెరువులు దెబ్బతిన్న విషయాన్ని అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని, ప్రభుత్వం దశలవారీగా నిధులు మంజూరు చేస్తుందన్నారు. సిరాల ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని, అదేవిధంగా తానూర్ మండలంలో హిప్నెల్లి చెరువు మరమ్మతుకు కోటి రూపాయల నిధులు అవసరమవుతాయని, వచ్చే జూన్ వరకు పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్కకు ఆయన ధన్యవాదాలు చెప్పారు.





## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి పండుగ సంబరాలు

కరీంనగర్ నగరంలోని 11వ డివిజన్ లోని కట్టరాంపూర్ లో గల కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఈరోజు అనగా తేదీ 10/1/2025 శుక్రవారం రోజున ముందస్తు సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా నిర్వహించుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ దంపతులు శ్రీమతి శ్రీ గున్నాల అర్చన-క్రాంతి కుమార్ గార్లు అమ్మవారి చిత్రపటానికి పూలమాలవేసి, జ్యోతి ప్రజలను చేసి కార్యక్రమమును ప్రారంభించారు. ఆ తర్వాత పాఠశాలలోని చిన్నారులకు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో పాఠశాలలోని కొందరు చిన్నారులు హరిదాసులు మరియు రైతుల వేషధారణలతో వచ్చి అందరిని ఆకట్టుకున్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసినటువంటి బొమ్మల కొలువు కార్యక్రమమును అందరూ ఎంతో ఆసక్తిగా తిలకించారు. సంక్రాంతి పండుగ ఉట్టిపడేలా వేసిన ముగ్గులు మరియు పిల్లలు తయారుచేసిన ఎడ్లబండ్లు, పల్లె వాతావరణం కనబడేలా పాఠశాలను ముస్తాబు చేయడం చూపరులను ఆకట్టుకుంది. ఆ తర్వాత సంక్రాంతి పండుగ అనేది రైతులకు ఎంత ముఖ్యమైన పండుగ అనే విషయం మరియు ఈ పండుగ రోజున పాలను పొంగించడం, పొంగిలిని ఎందుకు తయారు చేయడం వంటి విషయాలను విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ గారు వివరించారు. చివరగా పాఠశాల ఆవరణలో భోగి మంటలు ఏర్పాటు చేసి, బాలబాలికలు అందరితో పతంగులు ఎగర వేయించి కార్యక్రమాన్ని ముగించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్, ప్రిన్సిపాల్ అర్చన, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మన స్వచ్ఛత మన సంస్కృతి

### జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి,,

**సిద్దిపేట జిల్లా ప్రజా తీర్పు ప్రతినిధి,,,,**

ఈ సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా, గ్రామ పంచాయతీలలో తేదీ 10.1.25 శుక్రవారం రోజున గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలకు జిల్లాలోని అన్ని గ్రామాల్లో ముగ్గుల పోటీని నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఈ సంవత్సరం స్వచ్ఛత పైన ప్రజలకు సంపూర్ణ అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ ముగ్గుల పోటీలను స్వచ్ఛత మన సంస్కృతి అనే నినాదంతో, ఈ ముగ్గుల పోటీలను జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా సాంప్రదాయ ముగ్గులతో పాటుగా స్వచ్ఛత అంశాలను ఇందులో చేర్చడం జరిగింది, ఇందులో ముఖ్యంగా పారిశుధ్యము, పరిసరాల పరిశుభ్రత పైన, వ్యర్థాల నిర్వహణ అంశాలను రంగవల్లుల ద్వారా మహిళలు ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విజేతలకు పర్యావరణహితమైన బహుమతులను (స్టీల్ బాక్సులు, స్టీల్ వాటర్ బాటిల్, మరియు ప్లేట్లు) గ్రామపంచాయతీ ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జయవంతం చేయడానికి ప్రత్యేక అధికారులు మరియు పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవి తెలిపారు.





## ఘనంగా వైకుంఠ ద్వార దర్శనం.

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10: శుక్రవారం**

అపర భద్రాద్రిగా ప్రసిద్ధి చెందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు శేషం రామాచార్యులు, వంశీధర్ ఆచార్యుల ఆధ్వర్యంలో గరుడ వాహనంపై సీతారాములను అధిరోహింపజేసి ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తుల కోసం ఉత్తర ద్వారం వద్ద దర్శనం ఏర్పాటు చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి తో పాటు పలువురు నాయకులు స్వామివారిని దర్శించుకున్నారు. తెల్లవారుజామున నుండి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో దేవాలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తులు భారీగా క్యూ లైన్ లలో బారులు తీరారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయం, రామాలయంలో వైకుంఠ ద్వార దర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.



## లలిత మరియు శ్రీ కెన్ లీ పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు

స్థానిక ప్రకాశం గంజిలోని లలిత హై స్కూల్ నందు ముందస్తు భోగి సంక్రాంతి మరియు కనుమ పండుగ సంబరాలు విద్యార్థినీ విద్యార్థులతో కలిసి అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఇందులో కరస్పాండెంట్ బండ శ్రీకాంత్ మాట్లాడుతూ పిల్లలకు సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. అదేవిధంగా ఆదూరి ప్రతాపరెడ్డి ఏవో గారు మాట్లాడుతూ పిల్లలకు చిన్ననాటి నుండే చదువుతోపాటు పండుగలు వాటి విశేషతలు తెలుసుకోవాలని అన్ని రంగాల్లో ముందుండాలని తెలపడం జరిగింది ప్రిన్సిపల్ బండ స్వప్న మాట్లాడుతూ మనుషులకే కాకుండా పశువులను కూడా పూజించడం మన సాంప్రదాయం ఈ మూడు రోజుల పండుగ యొక్క విశేషత భోగి రోజున పిల్లలకు భోగి పళ్ళు పోయడం భోగి మంటలు వేసుకోవడం సంక్రాంతి రోజున రకరకాల ముగ్గులతో అలంకరించుట గురించి గొబ్బెమ్మల గురించి విశిష్టత గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ బండ శ్రీకాంత్ మరియు ప్రిన్సిపల్ బండ స్వప్న ఏవో ప్రతాపరెడ్డి శ్రీ కెన్లి మరియు లలిత పాఠశాలల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది



## శ్రీ వెంకటేశ్వర జూనియర్ కలశాలలో ఘనంగా ముంధస్తు సంక్రాంతి సంబరాలు.

కరీంనగర్ svjc బాలికల కలశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ధీనిలో భాగంగా బాలికలు ఆట పాటలతో సందడి చేశారు. ముందుగా కలాశాల చైర్మన్ మహిపాల్ రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్,రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ,వంగళ సంతోష్రెడ్డిగార్లు భోగిమంటలు వెలిగించి సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి విద్యార్థులకి ముగ్గుల పోటీలు నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకి బహుమతులు ప్రధానం చేసారు వివిధ రంగవల్లులథో కలశాల ప్రాంగణం అంధరిని ఆకట్టుకుంది పండుగ సందర్భంగా యజమాన్యం తల్లిదండ్రులకు సంక్రాంతి శుభకాంక్షలు తెలియజేసారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో సంబురంగా సంక్రాంతి వేడుకలు

స్థానిక నగరం లోని హెరిటేజ్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా జరిగాయి. సంక్రాంతి సంబరాలలో భాగంగా పాఠశాల ప్రాంగణమంతా విద్యార్థులు వేసిన రంగవల్లుల తో మరియు గొబ్బెమ్మలతో సప్తవర్ణ శోభితంగా మారింది. విద్యార్థులు హరిదాసుల వేషాలలో చేసిన కీర్తనలు, చిన్నారులను దీవించే కార్యక్రమం భోగిపళ్ళు, భోగిమంటలు అందరినీ ఆకట్టుకున్నాయి. చిట్టిపొట్టి చిన్నారులచే ప్రదర్శించబడిన నృత్యాలు కార్యక్రమానికి మరింత శోభ ను చేకూర్చాయి. ఈ సందర్భంగా పాఠశాలల చైర్మన్ డా.ఎ.ఇ.ప్రసాదరావు గారు అందరికీ ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, వినోద్ రావు, వి.యు.యం.ప్రసాద్, టి.యస్.వి.రమణ, హన్మంత రావు మరియు ప్రిన్సిపాల్ గోపికృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవానీ, సరిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఘనంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం, విష్ణు సహస్రనామ పారాయణం

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి (వినోద్) :-**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ బృందావన్ గార్డెన్స్ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవోత్సవం లో భాగంగా సుప్రభాత సేవ తోమాల సేవ అర్చన సాయంత్రం స్వామివారి కళ్యాణం డోలోత్సవం పవళింపు సేవ కార్యక్రమాలు జరిగాయి. సుమారు 3000 మంది భక్తులు సామూహికంగా విష్ణు సహస్రనామ పారాయణం చేశారు .కార్యక్రమానికి విచ్చేసిన పుష్పగిరి పీఠాధిపతి అభినవొద్దండ విద్యా శంకర భారతి స్వామి తన అనుగ్రహాన్ని భక్తులకు వినిపించారు. విష్ణు సహస్రనామ పారాయణం ప్రాసస్థ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రామచంద్ర రావు, కార్పొరేటర్లు శ్రవణ్, గున్నాల సునీత యాదవ్ ,మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, మంజుల గౌడ్, ఏసీపీ జగన్, ఇన్స్పెక్టర్లు సత్యనారాయణ ,జగదీశ్వర్ రావు ,మండలి రాధాకృష్ణ యాదవ్, విజయ్ కుమార్ దుర్గారాం తదితరులు పాల్గొన్నారు దర్శనం శర్మ వ్యాఖ్యాతగా కార్యక్రమాన్ని నిర్వహించారు



## అంగరంగ వైభవంగా గులాం అహ్మద్ హుస్సేన్ కుమారుడి వివాహ వేడుక

### పెద్ద ఎత్తున హాజరైన ప్రముఖులు

**కరీంనగర్, జనవరి, 10**

ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పెద్ద కుమారుడు ఇస్మాయిల్ హుస్సేన్ వివాహ వేడుక హైదరాబాద్ నగరంలో శంషాబాద్ మే ఫేర్ కన్వెన్షన్ లో శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. జుమా శుక్రవారం నమాజ్ అనంతరం రాష్ట్ర శాసనసభ పక్కనే గల మస్జిదే భాగే ఆమ్ షాహి మస్జిద్ లో నిఖా కార్యక్రమం జరిగింది. మౌలాన హస్సాన్ ఫారూఖీ నిఖా ఖుత్బా చదవగా, ఖాజీ సయ్యద్ షాకిర్ అలీ నిఖా కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో..వక్ఫ్ బోర్డు మాజీ అధ్యక్షుడు మసిఉల్లాహ్ ఖాన్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత ముఖీత్ చందా, బిస్మిల్లా ట్రావెల్స్ అధినేత హబీబ్ ఖులి, ప్రముఖ న్యాయవాది కొండాడి సుధాకర్ రావు, ఎంఐఎం పార్టీ జాయింట్ సెక్రెటరీ మొయిజోద్దీన్ ఖాద్రీ యూసఫ్, ఫసియుద్దీన్ ఖాలేద్, షాకిర్ నహ్వి, ఎంఐఎం నగర ప్రధాన కార్యదర్శి సయ్యద్ బర్కత్ అలీ జాయింట్ సెక్రెటరీ అతిఫ్ ఆతిన, కార్పొరేటర్ షర్ఫుద్దీన్, గౌస్ మొహియుద్దీన్, గాలిబొద్దీన్, అలిమొద్దీన్ ఖుర్రం, ఫహీం అన్వర్, సయ్యద్ ఉమర్, ముఫ్తి హరూన్ రషీద్, ముఫ్తి నోమాన్ రషీద్, జలీల్ అహ్మద్, నోమాన్, అబ్దుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ

**కొప్పు రేపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

యూనియన్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ సిద్దిపేట మరియు దేశ్ పాండే సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం చిలాపూర్ గ్రామంలో ఉచిత శిక్షణ అవగాహన సదస్సు నిర్వహించారు. ఆసక్తి కలిగిన 18 సంవత్సరాల నుండి 40 సంవత్సరాల వారు ఈ శిక్షలో పాల్గొనవచ్చని పది నుండి 45 రోజుల వరకు ఈ శిక్షణ ఉంటుందని డైరెక్టర్ రాజలింగం తెలిపారు. శిక్షణ సమయంలో భోజన వసతి హాస్టల్లో వసతి ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిక్షణ పొందిన యువతీ యువకులకు సర్టిఫికెట్లు అందజేసి అరులైన వారికి బ్యాంకు లోనుకు సహకరిస్తామని పేర్కొన్నారు. ఈనెల 17 నుండి మండలంలోని చిలాపూర్ గ్రామంలో పది రోజులు పుట్టగొడుగుల తయారీ కోర్సులు ప్రారంభిస్తామని యువతు యువకులు ఆధార్, రేషన్ కార్డు,బ్యాంకు పాస్ బుక్,స్టడీ సర్టిఫికెట్ జిరాక్స్ కాపీలు అందజేయవలసిందిగా కోరారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సజీవ్ అలీ, రేఖ, రమేషు గ్రామ యువకులు యువకులు పాల్గొన్నారు.



వైకుంఠ ఏకాదశి పర్వదినాన శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ .
( తాండ్ర శరత్ రావు - కరీంనగర్, జనవరి 10 )

## మున్నూరుకాపు జర్నలిస్ట్ ఫోరమ్ మరియు పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఘనం గా ప్రారంభమైన పటేల్ క్రికెట్ లీగ్ టోర్నమెంట్

**ప్రజాతీర్పు , 10 జనవరి 2024 కరీంనగర్ ( రమేష్ వంగల )**



ఐక్యమత్యమే యువతకు బలమని యువత తలుచుకుంటే దేన్నైనా సాధించవచ్చని మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ , కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పురమల్ల శ్రీనివాస్, ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రాజ్ కుమార్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల మైదానంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం, పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పటేల్ క్రికెట్ లీగ్ -2 పోటీలను మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్లా హరిశంకర్ , కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం ఇంచార్జ్ పురమళ్ళ శ్రీనివాస్ , పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ రాజకుమార్ , తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కళ్యాడపు ఆగయ్య , గ్లోబల్ మున్నూరు కాపు అసోసియేషన్ ప్రతినిధి జక్కుల ప్రకాష్ పటేల్ తదితరులు పాల్గొని టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువతలో ఐక్యతను పెంపొందించేందుకు, వారి ప్రతిభను వెలికితీసేందుకు పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు ఇంతగానో దోహదపడతాయన్నారు. క్రీడలు యువతకు ఒక అద్భుతమైన వేదిక అన్నారు. ఈ పోటీలు కేవలం క్రీడాపరమైన ప్రతిభను మాత్రమే కాకుండా యువతలో ఐక్యత, సహకారం, లక్ష్యసాధన వంటి విలువలను కూడా పెంపొందిస్తాయన్నారు. పటేల్ క్రికెట్ లీగ్ పోటీలు మున్నూరు కాపు యువతకు స్ఫూర్తినిచ్చే ఘట్టంగా నిలుస్తాయన్నారు. ఈ క్రికెట్ పోటీలు యువతలో కొత్త ఆశయాలకు నాంది పలుకుతాయనీ, యువకుల ఉత్సాహానికి ఒక మంచి వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు.మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం మరియు పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ, మున్నూరు కాపు యువతలో ఐక్యతను ప్రోత్సహించడం, వారి ప్రతిభను వెలికితీయడం, అలాగే క్రీడాభివృద్ధికి మద్దతు ఇవ్వడమే ఈ టోర్నమెంట్ ముఖ్య లక్ష్యం అన్నారు. మూడు రోజులపాటు కొనసాగే ఈ పోటీలలో మొదటి రోజు 10 జట్లు తలపడ్డాయని తెలిపారు. మొత్తంగా 48 జట్లు ఈ పోటీల్లో పాల్గొంటున్నయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస్ పటేల్, ప్రధాన కార్యదర్శులు సూదుల వెంకటరమణ పటేల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కామినేని మధుసూదన్ పటేల్, జగిత్యాల జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వ%శీ%గల రమేష్ పటేల్, చందు పటేల్, సహాయ కార్యదర్శి రాచమల్ల సుగుణాకర్ పటేల్, పోకల మధు పటేల్, గోలి రవి పటేల్, యూత్ ఫోర్స్ కోర్ కమిటీ సభ్యులు గాజుల శ్రీనివాస్ పటేల్, కట్ల మహేందర్ పటేల్, పోరెల్ల నిఖిల్ పటేల్, గుమ్మడి అరుణ్, తదితరులు పాల్గొన్నారు.







## ద్విచక్ర వాహనాన్ని డీ కొట్టిన స్కూల్ బస్

### ప్రాణాపాయ స్థితిలో క్షతగాత్రులు

**ఎండపల్లి జనవరి 10( ప్రజా తీర్పు ప్రతినిధి)**




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రం జగిత్యాల రోడ్డులోని మహాలక్ష్మి వైన్స్ ఎదురుగా అత్యంత ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంఘటనా స్థలంలోని స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగా పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రానికి చెందిన కార్పొరేట్ పాఠశాల సాయి మణికంఠ మోడ్రన్ స్కూల్ బస్సు నం. టీఎస్22టిఏ 2140 గల బస్సు పాఠశాల విద్యార్థులను దింపి ధర్మారం వైపు వెళ్తుండగా, ఎండపల్లి లోని మహాలక్ష్మి వైన్స్ ప్రాంతంలో బస్సు డ్రైవర్ అజాగ్రత్తగా, అతివేగంతో వచ్చి బస్సు ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని వెనుకాల ఢీకొట్టాడు. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ధర్మారానికి చెందిన పెద్ది రవి, తిరుపతి లు తీవ్ర రక్తస్రావంతో, గాయాలు కాగా స్థానికులు వెంటనే హుటాహుటిన 108 ద్వారా క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించారు. స్థానికుల సమాచారం ప్రకారం గా క్షత గాత్రుల పరిస్థితి విషమంగా ఉందని, సమాచారం తెలుసుకున్న వెల్గటూర్ పోలీసులు సంఘటన స్థలానికీ చేరుకుని వివరాలు సేకరిస్తున్నారు. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా ధర్మారంలోని కార్పొరేట్ పాఠశాలల బస్సులు ఈ మధ్యకాలంలో అనేక ప్రమాదాలకు కారణమవుతున్నాయని, సదరు పాఠశాలల బస్సులతో తో పాటు పాఠశాలల ప్రభుత్వ ఆమోదిత గుర్తింపు రద్దు చేయాలని సంఘటన స్థలంలో ప్రజలంతా ముచ్చటించుకోవడం కోస మెరుపు.

## ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎంపీవంశి,రామగుండం ఎమ్మెల్యే మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, తో కలసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ దంపతులు

**జగిత్యాల జనవరి 11 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ,ఎంపీవంశి,రామగుండం ఎమ్మెల్యే మాక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, తో కలసి ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయాన్ని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ దంపతులు జిల్లాలోని ధర్మపురి లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా స్వామి వారికి నిర్వహించిన పూజాది కార్యక్రమాలలో పాల్గొన్నారు,అనంతరం ఉదయం 5 గంటలకు ఆలయ అర్చకులు వేద పండితులమంత్రోచ్చారణలు,మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారి వైకుంఠ ద్వారాలు తెరిచి స్వామి వారిని దర్శించుకున్నారు.ఈ సందర్భంగా ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకోవడం చాల సంతోషంగా ఉందని,ఆ దేవ దేవుడి ఆశీస్సులు, జిల్లా ప్రజానీకం పైన తెలంగాణ రాష్ట్ర ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని తెలిపారు.





## మై భారత్ ఆధ్వర్యంలో క్రీడ పోటీలు

### దేశంలో క్రీడలను ప్రోత్సహించడమే ప్రధాని మోదీ ముఖ్య ఉద్దేశము,

**సిద్దిపేట జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి,,,**

ఈ మేరకు కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ మైభారత్ NYK సిద్దిపేట జిల్లా వారి ఆధ్వర్యంలో చిన్నకోడూర్ బ్లాక్ , లెవెల్ క్రీడా పోటీలు బాలురకు వాలీబాల్ బాలికలకు కబడ్డీ రన్నింగ్ షటిల్ క్రీడలను నిర్వహించడం జరిగింది వీటిని తెలంగాణ ఆదర్శ పాఠశాల ఆవరణంలో స్థానిక ప్రిన్సిపల్ పోషవేని సతీష్ కుమార్ ఈ క్రీడలను ప్రారంభించడం జరిగింది. ఇందులో గెలుపొందిన క్రీడాకారులకు క్రీడాకారినీలకు బహుమతులు సర్టిఫికెట్స్ మెడల్స్ క్రీడా పరికరములు ఎన్వైకే సిద్దిపేట జిల్లా వారు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం వాలీబాల్ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ఫిజికల్ డైరెక్టర్ గుండీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారుఇందులో వివిధ గ్రామాల యువకులు పాల్గొన్నారు వాలీబాల్ బాలుర విభాగంలో ఇబ్రహీం నగర్ జట్టు విజయం సాధించింది గోనెపల్లి జట్టుపైకబడ్డీ మహిళా విభాగంలో ఇబ్రహీం నగర్ జట్టు మేడిపల్లి జట్టుపై విజయం సాధించింది

## లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి

**కొప్పరపు రాజిరెడ్డి ప్రజా తీర్పు ప్రతినిధి బెజ్జంకి**

మండలం కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని శుక్రవారం తెల్లవారుజామున ఉత్సవమూర్తులకు పంచామృత, పలాభిషేకంతో అభిషేకించి ప్రత్యేక పూజలు నిర్వహించినారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామిని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. మండలంలోని దాచారం గ్రామంలో రామాలయంలో శ్రీ సీతారామ స్వామి వారి ని భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేసి నారు.

## వైకుంఠ ఏకాదశి ప్రత్యేక పూజలో జగదీశ్ గౌడ్

**మల్కాజిగిరి ప్రజా తీర్పు ప్రతినిధి :-**

శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆనంద్ బాగ్ చౌరస్తా లోని శ్రీ వేంకటేశ్వర స్వామివారి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ జగదీశ్ గౌడ్ కుటుంబ సభ్యులు తదుపరి దేవాలయం ప్రధాన అర్చకలు వెంకటరమణ చార్యులు వారిచే శ్రీ వెంకటేశ్వర స్వామివారి త్రిర్థ ప్రసాదములు స్వీకరించి ఆశీర్వచమునులు పొందినారు. ఈ పూజ కార్యక్రమంలో నాగేందర్ గౌడ్,,మాజీ కార్పొరేటర్ మంజుల గౌడ్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.





## హామీలను అమలు చేయాలని తాసిల్దార్ కు వినతి పత్రం

**కొప్పురపు రాజిరెడ్డి ప్రజాతీర్పు ప్రతినిధి బెజ్జంకి**

కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ఇచ్చిన హామీలను అమలు చేయలని డిమాండ్ చేస్తూ మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు కొలిపాక రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర కిష మోర్చా కార్యదర్శి కర్వేద మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 13 నెలలు గడుస్తుందని ఇప్పటివరకు మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చలేదని ఆరోపించారు. 2 లక్షల రుణమాఫీ పూర్తిగా రైతులకు కాలేదని, రైతు భరోసా 15000 ఇవ్వాలని, కౌలు రైతులకు కూడా వర్తింప చేయాలని, వ్యవసాయ కూలీలకు 12000 ఇవ్వాలని, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని, రైతు పండించే అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోచ మండల అధ్యక్షులు వడ్లకొండ శ్రీధర్ రావు, బిజెపి మండల నాయకులు సంఘ రవి,శీలం వెంకటేశం, దొడ్డ ప్రశాంత్, సాన వేణు తదితరులు పాల్గొన్నారు.



## నిత్య అన్నదానంలో హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జీ...

**(ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట): జనవరి: 10: శుక్రవారం:**

జమ్మికుంట పట్టణంలోని శివాలయంలో ప్రతిరోజు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి, జమ్మికుంట పట్టణ సిఐ వరంగంటి రవి పాల్గొని అన్నదాన వితరణ చేశారు. వారిని అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నపూర్ణ సేవా సమితి సభ్యులతోపాటు తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్

**(ప్రజా తీర్పు ప్రతినిధిజమ్మికుంట): జనవరి: 10: శుక్రవారం:**

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను శుక్రవారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కెళ్ళపల్లి రాజేశ్వరరావు పరిశీలించారు. వార్డులో చేపడుతున్న అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తో పాటు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా భద్రకాళి సమేత వీరభద్రుని కళ్యాణం

**భీమదేవరపల్లి జనవరి 10 (ప్రజా తీర్పు విలేఖరి)**

భీమదేవరపల్లి మండలం కొత్తకొండ వీరభద్రుని సన్నిధిలో స్వామివారి కళ్యాణం వేద మంత్రోత్సవాల మధ్య శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా జరిగింది ఆలయ చైర్మన్ కొమరవెల్లి చంద్రశేఖర్ గుప్తా ఈవో కిషన్ రావులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సొంత నిధులతో నిర్మించిన ధ్యాన మండపంలో స్వామివారి కల్యాణ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత ఆలయ ఉప ప్రధాన అర్చకుడు రాజన్న రాంబాబు,వినయ్ శర్మ ,రవి శర్మ, రమేష్,ఆలయ మాజీ మాజీ చైర్మన్ లు పిడిశెట్టి కనకయ్య, ఆర్ వెంకటరెడ్డి,చిట్టెంపెల్లి ఐలయ్య కాంగ్రెస్ నాయకులు కొలుగూరి రాజు,కేతిరి లక్ష్మారెడ్డి పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



# తమ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన ఆశా వర్కర్లు






**ఎండపల్లి/ ధర్మపురి, జనవరి 10 ( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని అన్ని మండలాల ఆశా కార్యకర్తలు తమ సమస్యల పరిష్కారం కోరుతూ ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేయడానికి క్యాంపు కార్యాలయంలోకి వెళ్లగా, ఎమ్మెల్యే అందుబాటులో లేకపోవడంతో చరవాణి ద్వారా ఆయనకు తమ సమస్యలు విన్నవించి, పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. తన వ్యక్తిగత సహాయకుడు సంగి సాయి కిరణ్ కు వినతి పత్రం అందజేశారు. తమకు గౌరవ వేతనం కాకుండా కనీస ఫిక్స్డ్ వేతనం రూ. 18000 /- చెల్లించాలని, ప్రతి ఆదివారం తో పాటు, పండుగలకు కూడా సెలవులు వర్తింపజేయాలని, ఏఎన్ సీ, పి ఎన్ సి ల టార్గెట్లు రద్దు చేయాలని, ఏఎన్ఎం శిక్షణ పూర్తి చేసిన అర్హులైన ఆశా కార్యకర్తలకు ఏఎన్ఎం లుగా పదోన్నతి కల్పించాలని, కాంగ్రెస్ మేనిఫెస్టోలో చేర్చిన విధంగా ఆశా కార్యకర్తలకు 50 లక్షల ఇన్సూరెన్స్ పథకం వర్తింపజేయాలని, సంవత్సరానికి 24 రోజుల క్యాజువల్ లీవ్స్ వర్తింపజేయాలని, వయోభారంతో రిటైర్మెంట్ తీసుకున్న ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ. ఐదు లక్షలు చెల్లిస్తూ, పారితోషికంలో సగభాగం పెన్షన్ కింద అందజేయాలని, అలాగే ఆశా కార్యకర్తలకు పని భారం తగ్గించి, పారితోషికం లేని ప్రభుత్వ కార్యకలాపాలకు ఆశా లకు పని కల్పించవద్దని కోరుతూ 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల ఆశా వర్కర్ల సంఘం నాయకురాల్లు సుగుణ, లత, జ్యోతి, పూల, దేవి విమల, దేవి సరస్వతి,యశోద, జాడి లక్ష్మి, దొనకొండ నర్మద, సలాది లక్ష్మి, బంద్ర జమున లతోపాటు అన్ని మండలాల ఆశా కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ,అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో ముగ్గుల పోటీలు

**జగిత్యాల జనవరి 11 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

జిల్లాలోని స్థానిక సమీకృత కార్యాలయాల సమూహం వద్ద ప్రభుత్వ మహిళా ఉద్యోగినులకు సంక్రాంతి పండగను పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. కార్యక్రంలో మహిళల ఉద్యోగినిలు ఎంతో ఉత్సాహంగా,సృజనాత్మకతతో సందేశం తో కూడిన ముగ్గులు వేసి పోటిలో పాల్గొన్నారు . అదేవిదంగా లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై మహిళలకు అవగాహన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మెన్ ప్రసాద్ పాల్గొన్నారు .జిల్లా సంక్షేమ అధికారి బి. నరేష్ మాట్లాడుతూ మహిళలు పని చేసే చోట లైంగిక వేదింపులకు గురి అయినపుడు అంతర్గత కమిటీ కి గాని లేదా డిస్ట్రిక్ట్ లోకల్ కమిటీ కి పిర్యాదు చేయాలనీ చేసిన వెంటనే విచారణ చేపట్టి లైంగిక వేదింపులకు గురి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకుంటారని తెలియజేసారు .జిల్లా న్యాయ సేవ అధికారి ప్రసాద్ మాట్లాడుతూ మహిళలు చట్టాల పై



అవగాహన కల్గి ఉండాలని అదేవిదంగా శారీరకంగా మానసికంగా దృడంగా ఉన్నపుడే అన్ని సమస్యలను ఎదురీది నిలవగలుతారని అన్నారు . ముగ్గుల పోటిలో పాల్గొని మంచి ప్రతిభ సృజనాత్మకత గల ముగ్గుల వేసినవారికి భాహుమతులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు. సిడిపి వో లో సూపర్ వైజర్లు టిఎన్జివో , మహిళలు పాల్గొన్నారు.

## పత్తి క్వింటాల్ గరిష్ట దర రూ 7200...

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10: శుక్రవారం:**

తెలంగాణ రాష్ట్రంలోనే రెండవ వ్యవసాయ మార్కెట్ గా పేరుగాంచిన.జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కు కాటన్ విడి పత్తి 184 క్వింటాళ్లు 17 వాహనాలలో శుక్రవారం రైతులు విక్రయానికి తీసుకురాగా క్వింటాల్ కు గరిష్ట దర 7,200 ,మోడల్ ధర రూ 7,000, కనిష్ట ధర రూ 6,500 పలికింది. కాటన్ బ్యాగ్స్ లలో10 క్వింటాళ్లు ఆరుగురు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. గరిష్ట ధర రూ 6,500, మోడల్ ధర రూ 6,300, కనిష్ట ధర రూ6,000 పలికిందని మార్కెట్ సెక్రటరీ ఆర్ మల్లేశం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నెల 11 నుండి 15 వరకు వ్యవసాయ మార్కెట్ కు సంక్రాంతి సెలవులు ప్రకటించినట్లు, తిరిగి ఈనెల 16 గురువారం మార్కెట్ పునః ప్రారంభం అవుతుందని ఆయన తెలిపారు.



## శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి ఉత్సవం

**(ప్రజా తీర్పు ప్రతినిధి జమ్మికుంట): జనవరి: 10: శుక్రవారం:**

జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కొత్తపల్లి శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం ఉదయం ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొద్దుల రవీందర్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి ఉత్సవాలు నిర్వహించగా ఆలయ అర్చకులు శేషం వరప్రసాద్ ప్రత్యేక పూజలను చేశారు . స్వామివారికి చంచు వీరేశం దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించగా, ఈ ఉత్సవాలలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు కౌన్సిలర్లు బొద్దుల అరుణ జుగూరు సదానందం, పొనగంటి విజయలక్ష్మి, ఆలయ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి రామ్మూర్తి, వి,తిరుపతి, వి, రవీందర్, చిరంజీవి వందలాది మంది భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

# ఆశించినట్టుగా అందని సీఎంఆర్ఎఫ్ చెక్కులు

### బిసీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం నియోజకవర్గం (ప్రజా తీర్పు పత్రిక రిపోర్టర్ వై యాదగిరి)...**

మహేశ్వరం నియోజకవర్గం లోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లు, తుక్కుగూడ, జల్ పల్లి మున్సిపాలిటీలలో , ఆర్కేపురం, సరూర్నగర్ డివిజన్లో నివాసముండే అర్హులైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేసిన లిబిమాజీ మంత్రి వర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి గారు ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ నిరుపేదలు అప్పులు చేసి వైద్య నిమిత్తం ఖర్చులు చేస్తే ముఖ్యమంత్రి సహాయనిధికి అర్జీ పెట్టుకోగా వారి అర్జీలను సకాలం లో చెల్లించడం లేదని కానీ ఇప్పుడున్న ప్రభుత్వం ఆశించినట్టుగా వారికి చెక్కులు అందించడం లేదని అంతేకాకుండా వారికి ఇస్తున్న రిలీఫ్ ఫండ్ ఏ పద్ధతి



ప్రకారం గా ఇస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి గారు తెలిపారు నిరుపేదలు చాలా ఇబ్బంది పడుతున్నారని ఇప్పటికైనా మార్పు తీసుకొచ్చి వారికి సరైన పద్ధతిలో చెక్కులు అందజేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ 21 వార్డు కౌన్సిలర్ షేక్ అఫ్జల్ 18 వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు, అనుబంధ సంఘాల అధ్యక్షులు మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## రెండు బైక్ లు ఎదురెదురుగా డీ కొని ముగ్గురి మృతి..

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్పి అశోక్ కుమార్

**జగిత్యాల జనవరి, 11 (ప్రజా తీర్పు ప్రతినిధి)**

జగిత్యాల ధర్మపురి ప్రధాన రహదారిపై తక్కలపల్లి అనంతరం మధ్య రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతి చెందారు., ఈ ప్రమాదంలో జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ కు చెందిన అరవింద్, బత్తుల సాయి అక్కడికక్కడే మృతి చెందారు. మరో యువకుడు వంశీని చికిత్స నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. వారం రోజుల క్రితం వంశీ గల్ఫ్ నుండి వచ్చి తిరుపతి వెళ్లి వచ్చాడు. తిరుపతి ప్రసాదం ఇచ్చి వస్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. రెండు బైకులు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా వారి కుటుంబాల్లో విషాదం నెలకొంది.కాగా ప్రమాద సంఘటనా స్థలాన్ని జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్, డిఎస్పి రఘు



## విద్యుత్ సరఫరాలో అంతరాయం

**ఎండపల్లి, జనవరి 10( ప్రజా తీర్పు ప్రతినిధి )**



నేడు రెండవ శనివారం రోజున ఎండపల్లి మండలంలోని రాజారాం పల్లి విద్యుత్ క్లస్టర్ పరిధిలోగల గుల్లకోట, పాత గూడూర్ సబ్ స్టేషన్ మెయింటనెన్స్ ( మరమ్మత్తులు ) దృష్ట్యా సబ్ స్టేషన్ ల నుండి విధ్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున గుల్లకోట, పాతగూడూర్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలు విధ్యుత్ అంతరాయనికి సహకరించాలని రాజారాం పల్లి విద్యుత్ శాఖ ఏఈ బండి సమ్మయ్య ఓ ప్రకటనలో తెలిపారు.

# బాంబ్రీ జోడీ ఓటమి



ఆక్లాండ్ ఏఎస్‌బీ ఇంటర్నేషనల్ క్లాసిక్ టోర్నీలో భారత డబుల్స్ టెన్నిస్ ప్లేయర్ యూకీ బాంబ్రీ, అల్బనో ఒలివెట్టి (ఫ్రాన్స్) ద్వయం పోరాటం సెమీఫైనల్లోనే ముగిసింది. పురుషుల డబుల్స్ సెమీస్‌లో బాంబ్రీ-ఒలివెట్టి జోడీ 3-6, 6-1, 5-10తో మెక్టిక్-వీనస్‌చేతిలో ఓడింది.

# గంభీర్ మా కుటుంబాన్ని తిట్టాడు: తివారీ



టీమ్ఇండియా చీఫ్ కోచ్ గంభీర్ లక్ష్యంగా మాజీ క్రికెటర్ మనోజ్ తివారీ తీవ్ర స్థాయిలో విరుచుకపడ్డాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీలో భారత ఓటమికి ప్రధాన కారణం గంభీర్ అని పేర్కొన్నాడు. ఓ వార్తాసంస్థతో తివారీ మాట్లాడుతూ 'పెర్త్ టెస్టులో రానాను ఎందుకు ఎంపిక చేశారు. ఢిల్లీకి ఆడుతున్న సమయంలో గంభీర్ నన్ను, నా కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుంటూ బూతులు తిట్టాడు. గంగూలీపై కూడా నోరుపారేసుకున్నాడు. గంభీర్ తిట్టిన ప్రతీసారి అతన్ని వెనకేసుకొచ్చేందుకు కొందరు సిద్ధంగా ఉన్నారు' అని అన్నాడు.



# హ్యాట్రిక్ సిరీస్ వేటలో

### ఉదయం 11 గంటల నుంచి స్పోర్ట్స్-18లో
### నేటి నుంచే భారత్, ఐర్లాండ్ వన్డే పోరు
### మంధాన సారథ్యంలో బరిలోకి టీమ్ఇండియా
### యువ బౌలర్లకు సదావకాశం

గతేడాది ముగిసిన టీ20 ప్రపంచకప్ తర్వాత స్వదేశంలో న్యూజిలాండ్, వెస్టిండీస్‌తో జరిగిన వన్డే సిరీస్‌లను గెలుచుకుని జోరు మీదున్న భారత మహిళల జట్టు మరో సమరానికి సిద్ధమైంది. శుక్రవారం నుంచి రాజ్‌కోట్ వేదికగా ఐర్లాండ్‌తో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భాగంగా తొలి వన్డే జరుగనుంది. గత రెండు సిరీస్‌లను దక్కించుకుని జోరు మీదున్న టీమ్ఇండియా.. ఐర్లాండ్‌నూ చిత్తు చేసి హ్యాట్రిక్ సాధించాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి భారత్‌లో జరగాల్సి ఉన్న మహిళల వన్డే వరల్డ్‌కప్ జరుగనున్న నేపథ్యంలో జట్టులో చోటు ఆశిస్తున్న యువ క్రికెటర్లకు, తమ స్థానాన్ని పటిష్టం చేసుకునేందుకు సీనియర్లకు ఈ సిరీస్ సదావకాశం. భారత్‌తో తొలిసారి ద్వైపాక్షిక సిరీస్ ఆడుతున్న ఐర్లాండ్.. ఆతిథ్య జట్టుకు పోటీనిచ్చేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో రెగ్యులర్ సారథి హర్మన్‌ప్రీత్ కౌర్‌కు సెలక్టర్లు విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన జట్టును నడిపించనుంది. ఇటీవలి కాలంలో పరిమిత ఓవర్ల ఫార్మాట్‌లో ఆమె మంచి ఫామ్‌లో ఉంది. వరుసగా ఐదు అర్ధ శతకాలు సాధించిన ఆమె జోరు కొనసాగించాలని చూస్తోంది. షఫాలీ వర్మకు ఈ సిరీస్‌లోనూ చోటు దక్కని నేపథ్యంలో ప్రతీకతో కలిసి మంధాన ఇన్నింగ్స్‌ను ఆరంభించనుంది. టాపార్డర్‌లో హర్మన్‌ప్రీత్ లేకపోవడంతో మంధాన, ప్రతీకతో పాటు వెస్టిండీస్ సిరీస్‌లో తొలి శతకం సాధించిన హర్లీన్ డియోల్‌పై మరింత భారం పడనుంది. జెమీమా రోడ్రిగ్స్, వికెట్ కీపర్ బ్యాటర్ రీచా ఘోష్ కూడా తలా ఓ చేయి వేస్తే ఐర్లాండ్ బౌలర్లకు తిప్పలు తప్పవు. హర్మన్‌ప్రీత్‌తో పాటు సీనియర్ పేసర్ రేణుకా సింగ్ ఠాకూర్‌కూ విశ్రాంతినిచ్చిన నేపథ్యంలో పేస్ బాధ్యతలను యువ పేసర్లు టిటాస్ సాధు, సయిమా ఠాకూర్ మోయనున్నారు. విండీస్‌తో టీ20 సిరీస్‌లో 13 వికెట్లు పడగొట్టిన సాధు.. తన స్వింగ్, పేస్‌తో మరోసారి సత్తా చాటాలని భారత్ ఆశిస్తోంది. ఇప్పటిదాకా 8 వన్డేలాడి 7 వికెట్లు పడగొట్టిన సయిమా కూడా జట్టులో స్థానం సుస్థిరం చేసుకునేందుకు ఈ సిరీస్ చక్కని అవకాశం. వైస్ కెప్టెన్‌తో పాటు స్పిన్ బాధ్యతలను మోయనున్న దీప్తి శర్మకు ప్రియా మిశ్రా, తనూజా ఏ మేరకు అండగా నిలుస్తారనేది చూడాలి. భారత్‌తో ఇంత వరకు జరిగిన 12 వన్డేలలో ఒక్కదాంట్లోనూ గెలవని ఐర్లాండ్.. ఈ సిరీస్‌లో అయినా మంధాన సేనకు గట్టి పోటీనివ్వాలని పట్టుదలతో ఉంది. కెప్టెన్ గాబీ లూయిస్, ఆల్‌రౌండర్ ఒర్లా ప్రెండర్‌గస్ట్, లీ పాల్, అర్లెనె కెల్లీ ఆ జట్టులో కీలకం. స్వదేశంలో పటిష్టంగా ఉండే భారత్‌ను ఐర్లాండ్ ఏ మేరకు ఎదుర్కొంటుందనేది ఆసక్తికరం.



# నాపై విషప్రయోగం జరిగింది: జోకోవిచ్

టెన్నిస్ స్టార్ నోవాక్ జోకోవిచ సంచలన ఆరోపణ చేశారు. తనపై విషప్రయోగం జరిగినట్లు పేర్కొన్నాడు. 2022లో మెల్‌బోర్న్‌లోని ఓ హోటల్‌లో తనకు విషపూరిత ఆహారం ఇచ్చినట్లు చెప్పాడు. సీసం, పాదరసం కలిసి ఉన్న ఆహారాన్ని ఇచ్చి తనను ఇబ్బందిపెట్టినట్లు తెలిపారు. కోవిడ్ వ్యాక్సిన్ వేసుకోని కారణంగా.. ఆ ఏడాది ఆస్ట్రేలియా నుంచి అతన్ని డిపోర్ట్ చేసిన విషయం తెలిసిందే. మాజీ నెంబర్ వన్ ప్లేయర్ జోకోవిచ్ వీసాను రద్దు చేసి అతన్ని ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో ఆడకుండా వెనక్కి పంపించేశారు. అయితే ఆ ఏడాది జరిగిన ఘటన గురించి తాజాగా జీక్యూ మ్యాగ్జిన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించాడు. కోవిడ్ టీకా వేసుకోని కారణంగా.. మెల్‌బోర్న్ హోటల్‌లో తనను నిర్బంధించారని, ఆ సమయంలో తనకు ఆరోగ్యపరమైన సమస్యలు ఉత్పన్నం అయ్యాయని, మెల్‌బోర్న్ హోటల్‌లో తనకు ఇచ్చిన ఆహారంలో కలుషితం ఉన్నట్లు గుర్తించానన్నాడు. సెర్బియాకు తిరిగి వచ్చిన తర్వాత కొన్ని గుర్తించానని, కానీ ఆ విషయాన్ని పబ్లిక్‌గా చెప్పలేదని, ఎందుకంటే తన శరీరంలో అధిక స్థాయిలో ఖనిజం ఉన్నట్లు గుర్తించానన్నాడు. తన బాడీలో అధిక మోతాదులో లెడ్, మెర్క్యూరీ ఉన్నట్లు తెలిపాడు. విషపూరిత ఆహారాన్ని ఇచ్చారా అని అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. అదొక్కటే మార్గంగా కనిపిస్తున్నట్లు అతను చెప్పాడు. 24 గ్రాండ్‌స్లామ్ టైటిళ్లు గెలిచిన జోకోవిచ్.. ఈ ఏడాది జరిగే ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో పాల్గొననున్నాడు. ఆదివారం నుంచి ఆ టోర్నీ జరగనున్నది. 11వ సారి అతను ఈ టోర్నీలో పాల్గొంటున్నాడు. 2022 ఆస్ట్రేలియా వివాదం తన కెరీర్‌ను ఇబ్బంది పెట్టినా.. ఆస్ట్రేలియా ప్రజల పట్ల తనకు ఎటువంటి ద్వేషభావం లేదన్నాడు.



# జిమ్‌లో గాయపడిన రష్మిక.. ఇప్పుడెలా ఉందంటే.?

నేషనల్ క్రష్ రష్మిక మందన్నాకి ప్రమాదం జరిగింది. రష్మిక జిమ్‌లో ఎక్సర్‌సైజ్ చేస్తుండగా.. కాలికి గాయం అయినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. ఈ విషయంపై డాక్టర్‌ను కలువగా.. గాయం చిన్నదే అని.. పెద్దగా ప్రమాదం లేదని చెప్పినట్లు తెలుస్తుంది. అయితే ఒక వారం పాటు రెస్ట్ తీసుకోవాలని సూచించినట్లు సమాచారం. దీంతో రష్మిక ప్రస్తుతం ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నట్లు సమాచారం. ఇటీవలే పుష్ప 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ భామ బ్లాక్ బస్టర్ హిట్‌ని అందుకుంది. ఇప్పటికే యానిమల్‌తో హిట్‌ని ఖాతాలో వేసుకున్న ఈ భామకి పుష్ప 2 తోడవడంతో రష్మిక రేంజ్ ఒక్కసారిగా పెరిగిపోయింది. మరోవైపు ఈ ఏడాది రష్మిక నటిస్తున్న చిత్రాలలో చావా సినిమా ఒకటి. విక్కీ కౌశల్ హీరోగా వస్తున్న ఈ సినిమా మహారాష్ట్ర యోధుడు ఛత్రపతి శివాజీ జీవిత చరిత్ర ఆధారంగా ఈ సినిమా రాబోతుంది. ఇదే కాకుండా సల్మాన్ ఖాన్ కథానాయకుడిగా వస్తున్న సికిందర్ చిత్రంలో కూడా కీలక పాత్రలో నటిస్తుంది ఈ భామ.



# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం.. సంక్రాంతి సినిమాలకి బెనిఫిట్ షోలు రద్దు

సంక్రాంతి సందర్భంగా విడుదలవుతున్న టాలీవుడ్ సినిమాలకు ఏపీ ప్రభుత్వం టికెట్ల రేట్ల పెంపుతో పాటు ప్రత్యేక షోలకి అనుమతినిచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటికే రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ ప్రేక్షకల ముందుకు వచ్చి సందడి చేస్తుండగా.. జనవరి 12న బాలకృష్ణ డాకు మహరాజ్, జనవరి 14న వెంకటేశ్ సంక్రాతికి వస్తున్నాం ప్రేక్షకుల ముందుకు వస్తున్నాయి. అయితే ఈ సినిమా టికెట్ల ధరలకు సంబంధించి ఏపీ హైకోర్టు పరిమితులు విధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే హైకోర్టు తీర్పు ఆధారంగా 'గేమ్ ఛేంజర్', 'డాకు మహారాజ్' సినిమా టికెట్ ధరల పెంపు, అదనపు షోలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం వివరణతో పాటు కొత్త ఆదేశాలను జారీ చేసింది.

# గ్రీన్ శారీతో వలపుగాలం వేస్తున్న ప్రగ్యాజైస్వాల్





# అమ్మబాబోయ్.. ఐశ్వర్య రాజేష్ అందాలతో గత్తర లేపిందిగా.!

ఐశ్వర్య రాజేష్.. దాదాపు 13 ఏళ్లకు పైగా సినిమా ఇండస్ట్రీలో ఉంది ఈ చిన్నది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించి.. ఇప్పుడు హీరోయిన్ గా సినిమాలు చేస్తుంది. తెలుగు, తమిళ్ సినిమాలతో పాటు ఓ హిందీ సినిమాలోనూ నటించింది. తెలుగులో కంటే తమిళ్ లోనే ఈ చిన్నది ఎక్కువ సినిమాలు చేసింది. అలాగే అక్కడే ఎక్కువ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఐశ్వర్య రాజేష్.. దాదాపు 13 ఏళ్లకు పైగా సినిమా ఇండస్ట్రీలో ఉంది ఈ చిన్నది. చైల్డ్ ఆర్టిస్ట్ గా సినిమాలు చేసి మెప్పించి.. ఇప్పుడు హీరోయిన్ గా సినిమాలు చేస్తుంది. తెలుగు, తమిళ్ సినిమాలతో పాటు ఓ హిందీ సినిమాలోనూ నటించింది. తెలుగులో కంటే తమిళ్ లోనే ఈ చిన్నది ఎక్కువ సినిమాలు చేసింది. అలాగే అక్కడే ఎక్కువ పాపులారిటీ సొంతం చేసుకుంది. ఐశ్వర్య తెలుగులో సినిమాలు చేసినప్పటికీ అవి అంతగా ఆకట్టుకోలేకపోయాయి. దాంతో ఈ చిన్నదానికి ఆఫర్స్ తగ్గాయి. ఇక ఇప్పుడు వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో వస్తున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిన్నది. ఈ సినిమాలో వెంకటేష్ భార్య పాత్రలో కనిపించనుంది. ఈ సినిమా భారీ ఆశలు పెట్టుకుంది ఐశ్వర్య.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020